ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -330 పేజీలు - 08 వెల - 06/-
బుధవారం 5 మార్చి 2025

# మరోసారి చరిత్ర సృష్టించాం



- వైసీపీ ఆటలు సాగనివ్వను
- వారి గురించి మాట్లాడడం టైం వేస్ట్
- రాజకీయాలను కలుషితం చేశారు
- లంచాలిచ్చి పబ్బం గడుపుకొనే యత్నం
- వారితో లాలూచీ పడొద్దు
- రాజధాని పేరుతో 3 ముక్కలాట
- అమరావతిని శ్మశానమన్నారు
- రాజధానిని సర్వనాశనం చేశారు
- మనం తిరిగి గాడిన పెడుతున్నాం
- విశాఖ స్టీల్‌ప్లాంటుకు ప్యాకేజీ,
- రైల్వే జోన్ సాధించాం
- రెడ్ బుక్ తన పని తాను
- చేసుకుపోతోంది: లోకేశ్

## 3 పార్టీల ఐక్యత శాశ్వతం కావాలి: విజయోత్సవ సభలో చంద్రబాబు

ఇవాళ ఎన్డీయే తరఫున విజయోత్సవాలు చేసుకుంటున్నాం. ఏ ఎన్నికలకు ఆ ఎన్నికలే చరిత్ర తిరగరాస్తున్నాం.ఇవాళ చూస్తే... రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో మనం పోటీ చేస్తే... రెండూ గెలిచాం... ఇది కూడా ఒక చరిత్ర. ఇంతకుముందు మూడు గ్రాడ్యుయేట్ స్థానాలు గెలుచుకున్నాం. ఐకమత్యంతో పనిచేస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయో చెప్పడానికి ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఫలితాలే నిదర్శనం అని చెప్పారు.

## కూటమి హవా

- పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు రెండూ టీడీపీకే
- కృష్ణా-గుంటూరు స్థానంలో ఆలపాటి రాజా..
- ఉమ్మడి గోదావరి స్థానంలో పేరాబత్తుల
- రాజశేఖరం ఘనవిజయం
- ఫలించిన చంద్రబాబు, లోకేష్ వ్యూహాలు
- టీడీపీ కార్యాలయంలో విజయోత్సవ సభ


2లో




## ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు భారత్

- దుబాయ్ లో తొలి సెమీస్
- మరోసారి మెరిసిన కోహ్లీ
- రాణించిన శ్రేయస్ అయ్యర్, అక్షర్, రాహుల్, పాండ్యా
- సెమీస్‌లో ఆస్ట్రేలియాపై గ్రాండ్ విక్టరీ
- 4 వికెట్ల తేడాతో ఘన విజయం

6లో

## ఏపీలో నిరుద్యోగులకు గుడ్ న్యూస్.!

- నాన్ యూనిఫాం ఉద్యోగాలకు వయో పరిమితి
- 34 ఏళ్ల నుంచి 42 ఏళ్లకు పెంపు
- యూనిఫాం ఉద్యోగాలకు వయో పరిమితి
- రెండేళ్లు పెంపు
- అయితే ఈ ఏడాది సెప్టెంబరు లోపు రిక్రూట్
- మెంట్లకే ఈ వెసులుబాటు అమలు



మార్చి04,ప్రజా రిపబ్లిక్ న్యూస్,:ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ఏపీ ప్రభుత్వం నిరుద్యోగులకు తియ్యని కబురు చెప్పింది. వివిధ ఉద్యోగ అవకాశాలకు నిరుద్యోగులకు వయో పరిమితి పెంచుతున్నట్టు వెల్లడించాయి. నాన్ యూనిఫాం ఉద్యోగాలకు వయోపరిమితి 34 నుంచి 42 ఏళ్లకు పెంచారు. యూనిఫాం ఉద్యోగాలకు ప్రస్తుతం ఉన్న వయో పరిమితిని రెండేళ్లు పెంచారు. అయితే, ఈ ఏడాది సెప్టెంబరు లోపు జరిగే రిక్రూట్ మెంట్లకు మాత్రమే ఈ వెసులుబాటు అమల్లో ఉంటుందని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.

## మార్చి నెలలోనే డీఎస్సీ

- ఎట్టిపరిస్థితుల్లోనూ నోటిఫికేషన్
- : మంత్రి నారా లోకేశ్
- వైసీపీ హయాంలో ఒక్క టీచర్ పోస్టునూ
- భర్తీ చేయలేదని విమర్శ
- టీడీపీ పాలనలోనే 70 శాతం ఉపాధ్యాయ
- నియామకాలు అన్న లోకేశ్
- వర్గీకరణపై త్వరలోనే వన్ మ్యాన్ కమిషన్
- నివేదిక రాబోతోందని వెల్లడి


2లో


## పులిపిల్లలతో సరదాగా

- పాలుపట్టి వాటితో ప్రేమ
- ప్రకటించిన మోడీ
- వంతారాలో పర్యటించి
- వివరాలు తెలుసుకున్న ప్రధాని

జామ్‌నగర్, మార్చి04,ప్రజా రిపబ్లిక్ న్యూస్,: పులిపిల్లలతో ప్రధాని మోడీ సరదాగా గడిపారు. వాటికి పాలు పట్టి తన ప్రేమను చాటారు. వంతారాలో పునరావాసం పొందుతున్న వివిధ జాతుల జంతువులతో ప్రధాని సన్నిహితంగా మెలిగారు. అక్కడ సింహాల పిల్లలకు , జిరాఫీలకు ఆహారం అందించారు. మిగతాది 2లో...



## ఈ నెల 5, 6 తేదీల్లో మరోసారి ఢిల్లీకి సీఎం చంద్రబాబు


2లో

## విసిలపై రగడ



- ఎవ్వరినీ బెదిరించాల్సిన
- అవసరం లేదు
- మండలిలో చర్చ
- సందర్భగా లోకేశ్
- స్పష్టీకరణ
- ఆధారాలు చూపినా
- విచారణ లేదన్న బొత్స


2లో

## కేసులు కొట్టేయండి...

- ఏపీ హైకోర్టులో పోసాని క్వాష్ పిటిషన్
- పోసానిపై ఏపీలో వరుస కేసులు
- ఉక్కిరిబిక్కిరి అవుతున్న సినీ నటుడు
- హైకోర్టును ఆశ్రయించిన వైనం


2లో

# మరోసారి చరిత్ర సృష్టించాం

అమరావతి, మార్చి04,ప్రజా రిపబ్లిక్ న్యూస్,:
వైసీపీ నేతల గురించి మాట్లాడి సమయం వృథా చేసుకోవడం తనకిష్టం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'వారితో ఎవరూ లాలూచీపడొద్దు. వారు రాజకీయాలను కలుషితం చేశారు. మన వాళ్లకూ లంచాలిచ్చి పబ్బం గడుపుకొనే ప్రయత్నం చేస్తున్నారు. వారి ఆటలు సాగనివ్వను' అని తేల్చిచెప్పారు. పట్టభద్రుల ఎమ్మెల్సీల గెలుపు సంబరాలను మంగళవారమిక్కడ టీడీపీ కేంద్ర కార్యాలయంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. కొందరు టీడీపీ, ఎన్డీయే నాయకులు.. వైసీపీ నాయకుల కోసం పనిచేస్తున్నారన్న ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఎన్డీయే నాయకులు పనిచేయాల్సింది ఎన్డీయే కార్యకర్తలకు మాత్రమేనని గుర్తుంచుకోవాలని హితవుపలికారు. 'రాజధాని పేరుతో 3 ముక్కలాట ఆడారు. అమరావతిని శ్మశానం అన్నారు. రాజధానిని అభివృద్ధి చేయకుండా సర్వనాశనం చేశారు. కూటమి ప్రభుత్వం రాగానే ప్రపంచబ్యాంకు నిధులు తీసుకొచ్చి తిరిగి గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్నాం. పోలవరం ప్రాజెక్టు 2019 నాటికి 72 శాతం పనులు పూర్తయ్యాయి. వైసీపీ దానిని నిర్వీర్యం చేసింది. టీడీపీ ప్రభుత్వం కొనసాగి ఉంటే 2020కే పూర్తి చేసి జాతికి అంకితం చేసే వాళ్లం. వైసీపీ నిర్వాకం కారణంగా డయాఫ్రం వాల్ ధ్వంసమైంది. అది చూసి బాధపడినవారిలో నేను మొదటివాడిని. విశాఖ స్టీల్ ప్లాంట్ పనైపోయిందని అనుకున్నారు. రాష్ట్ర ప్రజల సెంటిమెంట్‌ను నిర్వీర్యం చేయొద్దని కేంద్రాన్ని కోరాను. ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి గాడిలో పెట్టేందుకు కేంద్రం పూర్తి సహకారం అందిస్తోంది.' అని వివరించారు. ఇంకా ఏమన్నారంటే..

హామీలన్నీ ఒక్కటొక్కటిగా.. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. ఆర్థిక ఆరాచకానికి పాల్పడ్డారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఇచ్చిన హామీలు ఎలా నెరవేర్చాలా అన్న ఆలోచనతో నిద్ర కూడా పట్టలేదు. కేంద్రాన్ని ఏమడగాలో తెలియని పరిస్థితి నుంచి నెమ్మదిగా రాష్ట్రాన్ని గాడిన పెడుతూ వచ్చాం. ఇచ్చిన హామీలన్నీ ఒక్కటొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నాం.

పట్టభద్రుల స్థానాల్లో భారీ మెజారిటీ..

కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల్లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా ప్రజల నమ్మకాన్ని మరోసారి పొందగలిగాం. 2024 ఎన్నికలు చరిత్ర సృష్టిస్తే, ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు ఆ చరిత్రను సుస్థిరం చేశాయి. మొదటి ప్రాధాన్య ఓటుతోనే ఇద్దరు ఎమ్మెల్సీలు గెలవడం గొప్ప విషయం. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా కూటమి బలపరచిన ఇద్దరు అభ్యర్థులు మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. పట్టభద్రుల స్థానాల్లో ఇంత భారీ మెజారిటీ రావడం ఇదే మొదటిసారి.

పార్టీని గౌరవించేవారిని పార్టీ గౌరవిస్తుంది

సీటు కోల్పోతే ధైర్యం కోల్పోకుండా పనిచేయడం ముఖ్యం. పార్టీపరంగా తీసుకునే నిర్ణయాలను గౌరవించినవారిని.. తిరిగి గౌరవించే బాధ్యత పార్టీ తీసుకుంటుంది. తెనాలి సీటు నాదెండ్ల మనోహర్‌కు ఇవ్వాల్సి వస్తోందని చెప్పగానే ఆలపాటి త్యాగం చేశారు. ఆలపాటి గెలుపు కోసం మనోహర్ కూడా తీవ్రంగా శ్రమించారు.

ఎవరికీ దక్కని అదృష్టం నాది: ఆలపాటి

టీడీపీలో ఎవరికీ దక్కని అదృష్టం తనకు దక్కిందని నూతన ఎమ్మెల్సీ ఆలపాటి రాజా పేర్కొన్నారు. ఈ గెలుపు తన బాధ్యతను మరింత పెంచిందని పేరాబత్తుల రాజశేఖరం తెలిపారు.

# కూటమి హవా

## పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీలుగా
## ఆలపాటి రాజేందప్రసాద్ పేరాబత్తుల రాజశేఖరం ఘన విజయం

అమరావతి, మార్చి04,ప్రజా రిపబ్లిక్ న్యూస్,:
ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం సాధించారు. మొత్తం తొమ్మిది రౌండ్లకు గానూ, మంగళవారం తెల్లవారుజామున 5:50 గంటల సమయంలో చివరి రౌండ్ పూర్తయ్యే సరికి ఆయనకు 82,320 ఓట్ల ఆధిక్యం వచ్చింది. 7వ రౌండ్ ముగిసే సరికి ఆయనకు 1,18,070 ఓట్లు వచ్చాయి. మొత్తం 2,41,873 ఓట్లు పోలవగా, ఏడో రౌండ్ పూర్తయ్యే సరికి 21,577 చెల్లని ఓట్లుగా గుర్తించారు. దీంతో 50 శాతానికి పైగా ఓట్లు సాధించడంతో ఆలపాటిని విజేతగా ప్రకటించారు. ఇక తొమ్మిదో రౌండ్ పూర్తయ్యే సరికి ఆలపాటికి 1,45,057 ఓట్లు వచ్చాయి. సమీప ప్రత్యర్థి లక్ష్మణరావు 62,737 ఓట్లు సాధించారు. ఆలపాటి రాజాకి 82,320 ఓట్ల మెజార్టీ దక్కింది. చెల్లుబాటు అయిన ఓట్లలో 60 శాతం పైగా ఓట్లను ఆలపాటి సాధించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ తరఫున పోటీచేసిన గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. పోటాపోటీగా సాగిన ఎన్నికలో ఏపీటీఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ మీద ఆయన గెలుపొందారు. ఏయూలో



జరిగిన ఓట్ల లెక్కింపు పక్రియ చివరివరకు ఉత్కంఠగా సాగింది. ఈ ఎన్నికల్లో 10 మంది బరిలో ఉన్నా.. పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీనివాసులునాయుడు, పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి, ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువర్మ మధ్యే పోటీ నెలకొంది. నువ్వానేనా అన్నట్లు పోటీ సాగగా ఆఖరుకు రఘువర్మను ఎలిమినేట్ చేశారు. మొత్తం పోలైన ఓట్లు 20,791 అయితే చెల్లిన ఓట్లు 20,135. ఇందులో 10,068 ఓట్లతో మేజిక్ ఫిగర్ని అందుకోవాల్సి ఉండగా గాదెకు 12,035 ఓట్లు వచ్చాయి. దీంతో ఆయన గెలిచినట్లు ప్రకటించారు.

### పేరాబత్తుల విజయం

ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వచ్చేశాయి. ఉభయగోదావరి



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా టీడీపీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం సాధించారు. పీడీఎఫ్ అభ్యర్థి వీర రాఘవులుపై పేరాబత్తుల గెలుపొందారు. ఇప్పటి వరకు జరిగిన ఏడు రౌండ్లలోనూ రాజశేఖరం ఆధిక్యంలో నిలిచారు. ఆయన మొత్తం లక్షా 12వేల 331 ఓట్లు సాధించారు. అలాగే పీడీఎఫ్ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులుకు 41,268 ఓట్లు వచ్చాయి. ఈ క్రమంలో వీర రాఘవులుపై పేరాబత్తుల రాజశేఖరం 71,063 ఓట్ల ఆధిక్యతలో నిలిచారు. విజయానికి కావాల్సిన పోలైన ఓట్లలో 50 శాతం మొదటి ప్రాధాన్యత ఓట్లను కూటమి అభ్యర్థి సాధించారు. మ్యాజిక్ ఫిగర్ దాటడంతో పేరాబత్తుల రాజశేఖరం విజయం ఖాయమైంది.

# విసిల రాజీనామాలపై సభలో రగడ

## ఎవ్వరినీ బెదిరించాల్సిన అసవరం లేదు మండలిలో చర్చ సందర్భగా లోకేశ్ స్పష్టీకరణ

## ఆధారాలు చూపినా విచారణ లేదన్న బొత్స



అమరావతి, మార్చి04,ప్రజా రిపబ్లిక్ న్యూస్,:
వీసీల రాజీనామా అంశంపై శాసన మండలిలో వాడీవేడీ చర్చ జరిగింది. వైకాపా ఆరోపణలపై నిగ్గుతేల్చేందుకు ప్రివిలేజ్ కమిటీకి పంపాలని మంత్రి లోకేశ్.. స్పీకర్‌ను కోరారు. వీసీల రాజీనామా లేఖల్లో 'బెదిరించినట్లు' అనే పదం ఎక్కడా లేదని లోకేశ్ స్పష్టం చేశారు. వైకాపా నియమించిన వీసీలకు బేసిక్ ఇంగ్లిష్ గ్రామర్ కూడా రాదని ఎద్దేవా చేశారు. వీసీల రాజీనామా లేఖల్లో బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయా అని ప్రశ్నించారు. 'రాజీనామా చేసిన ఒక వీసీ.. రాజారెడ్డి చెల్లెలి కోడలు. రాజీనామా చేసిన ప్రసాద్‌రెడ్డి.. వైకాపా కార్యకర్త. జగన్ పుట్టినరోజు వేడుకలు వర్సిటీలో చేసిన వ్యక్తి ఈ ప్రసాద్ రెడ్డి అని పేర్కొన్నారు. పార్టీ కోసం సర్వేలు చేయించిన ఘనత ఆనాటి వీసీలదని లోకేశ్ వ్యాఖ్యానించారు. వీసీలను బెదరించిన వ్యవహారంపై ఏపీ శాసనమండలిలో రగడ చోటు చేసుకోవడంతో సభ వాయిదా పడింది. అనంతరం శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. వీసీల రాజనామాలపై దర్యాప్తు జరపమని రెండు రోజుల క్రితం కోరామని.. ఆధారాలు ఇవ్వాలని ప్రభుత్వం కోరిందన్నారు. అన్ని ఆధారాలు నేడు మండలి ముందుకి తీసుకొని వచ్చినట్లు తెలిపారు. గవర్నర్ నియమించిన వీసీలను ఉన్నత విద్యాశాఖ అధికారులు ఏ విధంగా రాజీనామాలు చేయమని చెపుతారని విచారణ చేయమని చెప్పామన్నారు. అయితే ప్రభుత్వం తోక ముడుచుకొని వెళ్ళిందని విమర్శించారు. విచారణ చేయకుండా సవాల్ విసిరారని.. ఈ రోజు ఏమైందని ప్రశ్నించారు. సమాధానం చెప్పలేక దాబాయింపు, బుకాయింపులు, పరుష పదజాలంతో దూషణలు చేశారన్నారు. విచారణ జరగాలని.. వాస్తవాలు బయటకు రావాలని డిమాండ్ చేశారు. వీసీలు



తప్పులు చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. బెదిరింపులాతో రాజీనామాలు చేయించడం విద్యా వ్యవస్థకు కళంకమని ఎమ్మెల్సీ అన్నారు. వీసీలుగా క్వాలి÷డ్ వాళ్ళను మాత్రమే నియమిస్తారని... దానికి ఒక కమిటి ఉందని తెలిపారు. వీసీలుగా క్వాలి÷డ్ కానీ వాళ్ళని నియమిస్తే విచారణ జరపాలన్నారు. ఉన్నత విద్యా శాఖ ఆదేశాలతో రాజీనామా చేయాలని ఆదేశించారని.. అన్న దానిపై విచారణ జరపాలని అడుగుతున్నామన్నారు.

# పులిపిల్లలతో సరదాగా

ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. గాయపడిన, ఇబ్బందుల్లో ఉన్న జంతువులను సంరక్షించే లక్ష్యంతో 'వంతారా' కార్యక్రమాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, రిలయన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అనంత్ అంబానీ ప్రారంభించారు. వన్యప్రాణుల రక్షణ, పునరావాసం, సంరక్షణ కేంద్రమైన ఈ వంతారాను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సందర్శించారు. ప్రధాని మోదీ ప్రస్తుతం తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా గిర్ అడవుల్లో సఫారీకి వెళ్లారు. మంగళవారం జామ్‌నగర్‌లోని వంతారాను సందర్శించారు. వన్యప్రాణుల ఆసుపత్రిని, జంతువుల కోసం ఏర్పాటు చేసిన పశువైద్య సౌకర్యాలను వీక్షించారు. అంతే కాకుండా వైల్డ్‌లైఫ్ అనస్థీషియా, కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఎండోస్కోపీ, డెంటిస్ట్రీ, ఇంటర్నల్ మెడిసిన్ మొదలైన అనేక విభాగాలను కూడా పరిశీలించారు. దేశ, విదేశాల్లో గాయపడిన, ప్రమాదంలో చిక్కుకున్న జంతువులను కాపాడి, చికిత్స చేసి, సంరక్షించి, పునరావాసం కల్పించడం 'వంతారా' ముఖ్య లక్ష్యం. వంతారా అనేది కృత్రిమ అడవి. గుజరాత్‌లోని జామ్‌నగర్ రిలయన్స్ ర్గి÷నైరీ కాంప్లెక్స్‌లో 3 వేల ఎకరాల్లో ఇది ఉన్నది. ఈ అడవిలో 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏనుగుల కోసం ప్రత్యేకంగా దవాఖాన ఉంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్దది. ఇందులో దాదాపు 2వేల వన్యప్రాణులను సంరక్షిస్తున్నారు. వేల సంఖ్యలో ఉద్యోగులు కూడా పనిచేస్తున్నారు.

# మార్చి నెలలోనే డీఎస్సీ

అమరావతి, మార్చి04,ప్రజా రిపబ్లిక్ న్యూస్,:
ఎట్టిపరిస్థితుల్లోనూ మార్చి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. డీఎస్సీ నోటిఫికేషన్ పై శాసన మండలిలో వైసీపీ సభ్యుల ప్రశ్నకు ఈరోజు మంత్రి సమాధానం ఇచ్చారు.
ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. నిరుద్యోగ యువకులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. వారందరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఒక్కసారి కూడా డీఎస్సీ నిర్వహించలేదు. ఒక్క టీచర్ పోస్టునూ భర్తీ చేయలేదు. దీనిపై వైసీపీ సమాధానం చెప్పాలి. ఉపాధ్యాయ నియామకాల్లో 1994 నుంచి చూస్తే.. 2,60,194 పోస్టులు భర్తీ చేశారు. అందులో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 1,80,272 పోస్టులు భర్తీ చేయడం జరిగింది. ఒక్క టీడీపీ హయాంలోనే 70 శాతం టీచర్ పోస్టులు భర్తీ చేయడం జరిగింది. నేను మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు డీఎస్సీ ఫైల్ పైనే మొదటి సంతకం చేశాను. అందులో భాగంగానే 02-07-24 తేదీన టెట్ నిర్వహించడం జరిగింది. 4.27 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 3.68 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు. 1.87 లక్షల మంది అర్హత సాధించారు. 03-10-24 నుంచి 21-10-24 వరకు టెట్ పరీక్షను పూర్తిచేయడం జరిగింది. వర్గీకరణపై వన్ మ్యాన్ కమిషన్ నివేదిక త్వరలోనే రాబోతోందని భావిస్తున్నాం. ఎట్టిపరిస్థితుల్లోనూ మార్చి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ సభ సాక్షిగా హామీ ఇస్తున్నా. ప్రతిపక్ష పార్టీ నేతలు నా శాఖకు సంబంధించి ప్రశ్నలు వేసి.. చర్చించేందుకు సిద్ధంగా లేరని, ఇది చాలా బాధాకరం. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకోవాలి" అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# కేసులు కొట్టేయండి...

## ఏపీ హైకోర్టులో పోసాని క్వాష్ పిటిషన్

అమరావతి, మార్చి04,ప్రజా రిపబ్లిక్ న్యూస్,:
వరుస కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న సినీ నటుడు పోసాని కృష్ణమురళి ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన కేసులను కొట్టివేయాలని ఉన్నత న్యాయస్థానాన్ని అర్థించారు. తనపై రాష్ట్ర వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయని, ఆయా కేసుల్లో పోలీసులు తదుపరి చర్యలు తీసుకోకుండా నిలువరించాలని కోరారు. ఆ మేరకు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సినీ పరిశ్రమలో వర్గ విభేదాలు సృష్టించే వ్యాఖ్యలు చేశారంటూ ఆరోపణలు... చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ లపై అనుచిత వ్యాఖ్యలు... ఇలా వివిధ ఆరోపణలతో పోసానిపై ఏపీలో దాదాపు 16 వరకు కేసులు నమోదయ్యాయి.
తొలుత ఆయనను రాయచోటి పోలీసులు హైదరాబాదులో అరెస్ట్ చేయగా, ఆ తర్వాత నరసరావుపేట పోలీసులు పీటీ వారెంట్ పై అదుపులోకి తీసుకున్నారు. ఇవాళ గుంటూరు జైల్లో ఉన్న ఆయనను ఆదోనీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయను గుంటూరు నుంచి ఆదోనికి తరలించినట్టు తెలుస్తోంది.


# అమరావతి లో ఎండీయూ వాహనాన్ని తనిఖీ చేసిన మంత్రి నాదెండ్ల

**రేషన్ పంపిణీ వ్యవస్థపై మంత్రి నాదెండ్ల నిశిత పరిశీలన**

**ఏవైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని ప్రజలకు సూచన**

**అందరికీ రేషన్ సరఫరా జరుగుతుందని హామీ**

అమరావతి, మార్చి04,ప్రజా రిపబ్లిక్ న్యూస్,:



ఏపీ పౌర సరఫరాలు, ఆహారం శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రేషన్ పంపిణీ వ్యవస్థపై నిశిత పర్యవేక్షణ చేస్తున్నారు. ఈ క్రమంలో, నేడు రాజధాని అమరావతి ప్రాంతంలో ఎర్రబాలెం రహదారిపై ఓ ఎండీయూ (రేషన్) వాహనాన్ని తనిఖీ చేశారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి ప్రజలకు అందించిన రేషన్ సరుకు వివరాలను పరిశీలించారు. రోజుకి ఎంతమందికి రేషన్ అందజేస్తున్నారు అనే వివరాలను పరిశీలించారు.
అంతేకాకుండా, స్థానిక ప్రజలతో మాట్లాడి రేషన్ పొందడంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, ఎలాంటి ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని సూచించారు. అందరికీ రేషన్ సరఫరా నిరంతరాయంగా జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారు.

## ఈ నెల 5, 6 తేదీల్లో మరోసారి ఢిల్లీకి సీఎం చంద్రబాబు

**5న ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీ పయనం**

**ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో సీఎం భేటీ**

**అదేరోజు రాత్రి ఢిల్లీ నుంచి విశాఖపట్నంకు తిరుగు పయనం**

**6న ఉదయం దగ్గుబాటి వెంకటేశ్వరరావు పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం**

అమరావతి, మార్చి04,ప్రజా రిపబ్లిక్ న్యూస్,:
ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ఈ నెల 5, 6 తేదీల్లో మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. 5న ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీ పయనమవుతారు. ఆ రోజు ఢిల్లీలో ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. అదేరోజు రాత్రి ఢిల్లీ నుంచి విశాఖపట్నంకు చేరుకుంటారు.
6వ తారీఖున ఉదయం తన తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత మధ్యాహ్నం 1.50 గంటలకు విశాఖ నుంచి మళ్లీ ఢిల్లీకి వెళతారు. అక్కడ వివిధ కార్యక్రమాల్లో పాల్గొని, రాత్రికి అక్కడే బస చేస్తారు. 7వ తేదీన అమరావతికి చేరుకుని, వెలగపూడి సచివాలయంలో జరిగే కేబినెట్ సమావేశంలో పాల్గొంటారు. చంద్రబాబు అధ్యక్షతన ఈ సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం అవుతుంది.

# పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు

## జిల్లా వైద్యశాఖ అధికారి వైద్యాధికారిణి శాంతికళ

**కర్నూలు ప్రతినిధి మార్చి 0 4(రిపబ్లిక్ న్యూస్)**



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో భర్తీ చేయబోవు ఏవేని ఉద్యోగాల నియామకాలకు సంబంధించిన భర్తీ ప్రక్రియ పారదర్శకంగా చేపడుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శాంతికళ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా మెరిట్ ఆధారంగానే భర్తీ చేయబడునన్నారు. అలాగే ఉద్యోగాలను ఇప్పిస్తాము అనే దళారుల మాటలను నమ్మి మోసపోవద్దని తెలిపారు.

# గుల్యంలో గాదిలింగప్ప స్వామి జోడు రథోత్సవం వేడుకల్లో ఎం.పి బస్తిపాటి నాగరాజు

**కర్నూలు ప్రతినిధి మార్చి0 4 రిపబ్లిక్ న్యూస్**



కర్నూలు జిల్లా హాలహర్వి మండలం గుల్యం గ్రామంలో జరిగిన గాదిలింగప్ప స్వామి జోడు రథోత్సవం వేడుకల్లో ఎం.పి బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు..ఎం.పి నాగరాజు టిడిపి శ్రేణులు, గ్రామ ప్రజలు భారీగా స్వాగతం పలికారు.. ముందుగా గాదిలింగప్ప స్వామిని దర్శించుకుని పూజలు చేసిన ఆయన.. అనంతరం జోడు రథాలకు పూజలు నిర్వహించారు. ఎం.పి మాట్లాడుతూ గాది లింగప్ప స్వామి ఆశీసులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు.. ఇక ఈ కూటమి ప్రభుత్వం హయాంలో వేదవతి ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంత వాసుల కలను నెరవేరుస్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరు తమవంతు సహకరించాలి

**కర్నూలు , ప్రతినిధి మార్చి 04(రిపబ్లిక్ న్యూస్)**





పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హవానపేట ,ఆదోని లొ జరుగుచున్న ఆశా సమావేశం నందు జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ వై నాగ ప్రసాద్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు సరియైన వివాహ వయస్సు మరియు యుక్త వయస్సు లో గర్భదారణ వల్ల వచ్చే అనర్థాలు అనే విషయాలపై వివరంగా తెలియచేసారు. అమ్మాయిలకు 18 సం.. మరియు అబ్బాయిలకు 21 సం .. తరువాత మాత్రమే వివాహాలు చేయాలని అప్పుడే వారు శారీరకంగా మరియు మరియు మానసికంగా అర్హులై ఉంటారని , లేనిచో యుక్త వయస్సు నందు గర్భదారణ ( టీనేజ్ ప్రేగ్నేన్సి ) వల్ల గర్భస్రావం , మృత శిశు జననం,బరువు తక్కువ పిల్లలు పుట్టడం , తల్లి కి తీవ్ర రక్తహీనత వంటి ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశమున్నదని తెలిపారు. .అంతేకాకుండా బాల్య వివాహాల జరుగకుండా ప్రతి ఒక్కరు తమవంతుగా సహకరించాలని పిలుపునిచ్చారు. తదుపరి డిఎంహెచ్?ఓ డాక్టర్ సత్య వతి మాట్లాడుతూ కిషోర బాల భాలికలలో పెరుగుదల త్వరితంగా ఉండునని కావున వారు ఐరన్ మరియు క్యాల్సియం అదికంగా ఉన్న పాలు , ఆకుకూరలు , కూరగాయలు, గ్రుడ్డు మొదలైనవి విరివిగా తీసుకోవాలని , అంతేకాకుండా రక్తహీనత నివారణ కొరకు వారానికి ఒక సారి ప్రతి గురువారం ఐరన్ మాత్ర వేసుకోవాలని ఈ విషయాలు పై ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో డెమో శ్రీనివాసులు , డిప్యూటీ డెమో చంద్రశేఖర రెడ్డి, మానిట రింగ్ కన్సల్టెంట్ సుమలత, సూ పర్ వైజర్ మేరీ అరుణ ,ఆరోగ్య కార్యకర్త లు , ఆశా కార్యకర్తల పాల్గొన్నారు.

# గృహ వినియోగదారుల కోసం అదనపులోడు క్రమబద్ధీకరణ పథకం

## ఎం.ఉమాపతి, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆపరేషన్ సర్కిల్ కర్నూలు, నంద్యాల

**కర్నూలు ప్రతినిధి మార్చి0 4 (రిపబ్లిక్ న్యూస్ ) క్రైం :**



అదనపులోడు గల గృహ విద్యుత్ వినియోగదారుల కోసం గౌరవ ఏపీఈఆర్సి, కర్నూలు వారు కమ్మబద్ధీకరణ కోసం వినియోగదారుల సౌకర్యార్థం స్వచ్ఛంద అదనపులోడు క్రమబద్ధీకరణ పథకంను ప్రవేశపెడుతున్నట్లు కర్నూలు, నంద్యాల సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆపరేషన్ సర్కిల్ ఎం.ఉమాపతి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకంనకు అనుగుణంగా ఏపీఎస్పీడీసీఎల్ వారు గృహ విద్యుత్ వినియోగదారుల అదనపులోడు క్రమబద్ధీకరణ పథకమును ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలో ప్రారంభించుటకు మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ పథకంలో గృహ విద్యుత్ వినియోగదారులు తమ అదనపులోడును క్రమబద్ధీకరణకు డిపార్ట్మెంట్ వారికి చెల్లించవలసిన అభివృద్ధి రుసుములో 50శాతం రాయితీతో చెల్లించుటకు ఏపీఎస్పీడీసీఎల్ వారి వెబ్సైట్ www.apspdcl.in లేక సమీపంలో ని మీసేవ గ్రామ, వార్డు సచివాలయంలను ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే డిపార్ట్మెంట్ వారికి చెల్లించవలసిన సెక్యూరిటీ డిపాజిట్లో ఎటు వంటి మార్పు లేదదన్నారు. ఈ పథకం మార్చి, 1వ తేదీ నుండి నుంచి జూన్, 30వతేదీ వరకు మాత్రమే అవకాశం ఉందన్నారు. కావున ఈ సదవకాశంను వినియోగించుకొని గృహ విద్యుత్ వినియోగదారులు తమ తమ అదనపులో డులను క్రమబద్ధీకరించుకొని 50శాతం రాయితీ పొందాలని చెప్పారు. ఈ పథకం ద్వారా ఒక కిలోవాటుకు అక్షరాలా వెయ్యి రూపాయలు లబ్ది చేకూరు తుందని వారు తెలిపారు.

# మార్చి 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**కర్నూలు ప్రతినిధి మార్చి0 4 (రిపబ్లిక్ న్యూస్)**







మార్చి 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పి. శ్రావణి రెడ్డి,నగర కార్యదర్శి వి.భారతి తెలిపారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏపీ మహిళా సమాఖ్య నగర ఆఫీస్ బేరర్స్ సమావేశం నగర అధ్యక్షురాలు నాగేంద్రమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళలు వివిధ రంగాల్లో దినదినాభివృద్ధి చెందుతున్నారని, పాలకులు మరింత మహిళల అభివృద్ధికి పెద్దపీట వేసేందుకు కృషి చేయాలని అన్నారు. కేవలం వంటింటికే పరిమితం చేసే భావాజాలాన్ని తిప్పి కొట్టి, ఇతర దేశాలతో సాంకేతిక పరిజ్ఞాన రంగాల్లో ఉండే మహిళలు దూసుకెళు_న్నారని, అదేవిధంగా అంతర్జాతీయ క్రీడాలైన క్రికెట్,బాక్సింగ్, టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్ లాంటి క్రీడాల్లో గొప్ప గొప్ప పతకాలను సాధించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా అంతరిక్షంలోకి ఎగురుతున్న రాకెట్లను పంపించే సైన్స్ లో భాగమై, వాటితోపాటు ఇతర గ్రహాల్లోకి ప్రవేశిస్తున్నారని, ఇది గర్వించదగ్గ అంశం అని అన్నారు. అదేవిధంగా రాజకీయంగా, ఆర్థికంగా, సాంఘికంగా, మహిళలను అభివృద్ధి పదంలో పాలకులు నడిపించాలని వారు అన్నారు. దేశంలో,రాష్ట్రంలో మహిళలపై విపరీతంగా దాడులు పెరిగాయని, దాడులను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. మణిపూర్ రాష్ట్రంలో మహిళలను నగ్నంగా ఊరేగించినప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లు ఏమాత్రం కూడా స్పందించడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రేమోన్మాదుల చేతిలో మహిళలు బలైతున్నప్పటికీ కూడా అధికారపక్షంలో ఉన్న టీడీపీ ఏమాత్రం కూడా చర్యలు తీసుకోకుండా, అనేక కేసులను నీరుగారుస్తుందని విమర్శించారు. మహిళల హక్కులను గుర్తు చేసుకునేందుకు మార్చి 8వ తేదీన జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, ఏపీ మహిళా సమాఖ్య నగర ఆఫీస్ బేరర్స్ పావని,సుధాదేవి, అంజలి,ఆశ బేగం, వెంకటేశ్వరమ్మ, మునెమ్మ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతి లేని డయాగ్నొస్టిక్ సెంటర్లను సీజ్ చేయాలి

## - ఏఐవైఎఫ్

**కర్నూలు ప్రతినిధి మార్చి 04(రిపబ్లిక్ న్యూస్)**







ప్రభుత్వ అనుమతి లేకుండా కొంతమంది ప్రవేట్ వ్యక్తులు నడుపుతున్న దయాగ్నొస్టిక్ సెంటర్లను సీజ్ చేయాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బి నాగరాజు అధ్యక్షత వహించగా పాల్గొన్న ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్నలి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూత వేటు దూరంలో చాలామంది ప్రైవేట్ వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అర్హత లేనటువంటి వ్యక్తులు దయాగ్నొస్టిక్ సెంటర్లను ఏర్పాటు చేసుకొని వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వీటి పైన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల దృష్టికి పలుమార్లు , జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లిన వైద్యాధికారులు, జిల్లా కలెక్టర్లు మారిపోతున్నారు తప్ప అనుమతి లేని దయాగ్నొస్టిక్ సెంటర్ లపై చర్యలు తీసుకోలేకపోవడంతో వాటి యాజమాన్యాలు మరింత రెచ్చిపోయి ప్రభుత్వ సర్వజన వైద్యశాల లో ప్రవేశించి అమాయక ప్రజలు వార్డు నుండి బెడ్ శాంపిల్ తీసుకొని కనబడితే చాలు మాయమాటలు చెప్పి వారి ల్యాబ్ లోకి తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ డబ్బులు దండుకుంటున్నప్పటికీ వైద్య పరీక్షలో నాణ్యత లేకపోవడంతో డాక్టర్లు మరల వైద్య పరీక్షలు రాస్తున్నారని గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చే అమాయక ప్రజలు వైద్య పరీక్షల కోసం అధిక వ్యయం చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు , జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ అనుమతి లేకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దయాగ్నొస్టిక్ సెంటర్లను వెంటనే సీజ్ చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ప్రభుత్వ అనుమతి లేని దయాగ్నొస్టిక్ సెంటర్లను పైన ప్రత్యక్ష దాడులు చేస్తామని వారు హెచ్చరించారు , అదేవిధంగా కొన్ని దయాగ్నస్టిక్ సెంటర్స్ విచ్చలవిడిగా ఫీజులు దోపిడి చేస్తున్నాయని అలాంటి వాటిలో కూడా ఫీజుల అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు చంటి, కృష్ణ , శ్రీకాంత్, అఖిల్,సూర్య మధు, శ్రీను, శివుడు, ప్రభాకర్, బద్రి, శివ, శివాజీ, రాజశేఖర్, సయ్యద్, హసన్, తదితరులు పాల్గొన్నారు.

# మీ అందరి కృషి ఫలితమే క్లస్టర్ యూనివర్సిటీ

## వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్



కర్నూలు ప్రతినిధి మార్చి 0 4 రిపబ్లిక్ న్యూస్

మీ అందరి కృషి ఫలితమే క్లస్టర్ యూనివర్సిటీ అభివృద్ధి అని వీసి ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ పేర్కొన్నారు. మంగళవారంవీసీ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్సిటీ అభివృద్ధిలో మొదటి యూనివర్సిటీగా నేను భాగస్వామి కావడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తానని ఈ యూనివర్సిటీ రాష్ట్రంలోనే కాక దేశంలోనే ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంగా భవిష్యత్తులో వెలుగొందుతుందని ఇక్కడ చదివిన ప్రతి ఒక్కరికి మంచి అవకాశాలు ఉంటాయని అన్నారు.

అదే విధంగా వీసీ నాలో నేను అనే తన ఆత్మకథ బుక్కును సభలో ఆవిష్కరించారు. అనేసభాధ్యక్షులు సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి వి ఎస్ కుమార్ మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్సిటీకి మొదటి వీసీ పరిపాలనపై మంచి అవగాహన ఉన్న వ్యక్తి వీసీగా రావడం వలన క్లస్టర్ యూనివర్సిటీ ఇంత అభివృద్ధి చెందిందని ఇది అంతా సార్ కి మంచి చేయాలనే ఆలోచన అని అన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్సిటీ దినదిన అభివృద్ధి చెందుతుండడంతో ఎంతో సంతోషంగా ఉందన్నారు. క్లస్టర్ యూనివర్సిటీలో ఎంతో నిపుణులైన అధ్యాపకులు ఉండడం ఇక్కడ విద్యార్థులకు ఒక వరంగా ఉపయోగపడుతుందన్నారు. మాజీ రిజిస్ట్రార్ ఆచార్య శ్రీనివాసులు మాట్లాడుతూ అందరి సహకారంతో క్లస్టర్ యూనివర్సిటీని తమ వంతు అభివృద్ధి చేశామని అన్నారు. రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ బి విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్సిటీ ఒక మంచి విద్యాలయంగా భవిష్యత్తులో వెలుగొందుతుందని అన్నారు. క్లస్టర్ యూనివర్సిటీ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా శాంతి మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోనే ఒక విద్యాలయంగా వెలుగొందుతున్న క్లస్టర్ యూనివర్సిటీ అధ్యాపకులు అయినందుకు మేము గర్విస్తున్నామని అన్నారు. చంద్రశేఖర్ (kalkura) మాట్లాడుతూ గతంలో పీజీ చదవాలంటే మద్రాస్, తిరుపతి వెళ్లే వారిని ఇప్పుడు మన కర్నూలు జిల్లాలో నాలుగు యూనివర్సిటీలు ఉండడం ఇక్కడ విద్యార్థులు ఎంతో అదృష్టం చేసుకున్నారన్నారు.

జెఎస్ఆర్కే ఒక కవిత చదివి వినిపించారు. ఎలపర్తి రమణయ్య డివిఆర్ సాయి గోపాల్ జీవిత కథ కవిత రూపంలో చదివి వినిపించారు. సమావేశంలో చాలా మంది అధ్యాపకులు మాట్లాడారు.

వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్,ఆయన సతీమణి వాసంతి లను క్లస్టర్ యూనివర్సిటీ అధ్యాపకులు, రిజిస్ట్రార్ లు ఘనంగా సన్మానించారు

ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనివర్సిటీ డిగ్రీ కాలేజీల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ బి.ఆర్ ప్రసాద్ రెడ్డి,డాక్టర్ హేమంత్ కుమార్, డాక్టర్ దేవికారాణి, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# 4 వ రోజు జిల్లాలో కొనసాగుతోన్న మహిళా సాధికారిత వారోత్సవాలు

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాలతో కళాశాలలు, పాఠశాలలో మహిళా విద్యార్థినిలకు వ కృత్వము ఉపన్యాసం పోటీలు.





కర్నూలు ప్రతినిధి మార్చి 4 (రిపబ్లిక్ న్యూస్)

అంతర్జాతీయ మహిళా దినోత్సవమైన మార్చి 8 తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా “మహిళా సాధికారిత వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లాలోని కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పరిధిల్లోని ఆయా పోలీసుల ఆధ్వర్యంలో కళాశాలలు, పాఠశాలల్లో మహిళ విద్యార్థులకు వక్తృత్వము పోటీలు నిర్వహించారు. విద్యార్థినీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళల సాధికారత, హక్కులు, సమానత్వం’ ప్రస్తుత సవాళ్లు, మహిళా భద్రత వంటి కీలక అంశాల పై అవగాహన పెంపొందించే విధంగా వక్తృత్వము పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ...మహిళల హక్కుల పరిరక్షణ, భద్రతపై పోలీసులు నిరంతరం కృషి చేస్తారని పేర్కొన్నారు. ఇలాంటి పోటీలు మహిళలలో నైతిక ధైర్యాన్ని, సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. మహిళా చట్టాలు, ఫోక్సో ఆక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్, సామాజిక మాధ్యమాలు మరియు సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలీసు శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీసు సిబ్బంది సహాయం,సహకారాలు ఉంటాయని పోలీసు అధికారులు తెలియజేశారు.మహిళలు, చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్ లైన్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181,పోలీస్ హెల్ప్ లైన్:100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930 , పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ 7777877722 కు నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలియజేశారు.



రిపబ్లిక్
బుధవారం 5 మార్చి 2025

# జాబ్ కార్డులు ఉన్న వారందరికీ ఉపాధిహామీ కింద పనులను కల్పించాలి

## వెల్దుర్తి మండలం అల్లుగుండు గ్రామ పరిధిలో జరుగుతున్న పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, ప్రతినిధి మార్చి 04: (రిపబ్లిక్ న్యూస్) జాబ్ కార్డులు ఉన్న వారందరికీ ఉపాధిహామీ కింద పనులన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..మంగళవారం వెల్దుర్తి మండలం అల్లుగుండు గ్రామ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న ఉపాధి హామీ పనులను కలెక్టర్ పరిశీలించారు..ఈ సందర్భంగా కలెక్టర్ పని ప్రదేశంలో పని చేస్తున్న కూలీలతో సంభాషించారు..ప్రతి రోజు పనులకు ఏ సమయానికి వస్తున్నారు, ఎంత సేపు ఉంటారు, కూలీ ఎంత పడుతోంది అని ఆరా తీశారు..వేసవి కాలం అయినందున ఉదయం త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు..త్వరలో వేతనం మంజూరు కు సంబంధించి నిధులు విడుదల అవుతాయని కలెక్టర్ కూలీలకు తెలిపారు.. అనంతరం అధికారులతో మాట్లాడుతూ పనులు ఎక్కడ నుండి ఎక్కడ వరకు పెట్టారు, ఎంత మంది పనులకు హాజరయ్యారు అని కలెక్టర్ మస్టర్ డేటా ద్వారా వెరిఫై చేశారు.. ఎన్ఎంఎస్ఎస్ యాప్ లో అప్డేట్ చేస్తున్నారా, వేతనాలు ఎంత ఇస్తున్నారు, వేతనాలు ఇచ్చినట్లు





కూలీలకు రిసీప్ట్ ఇస్తున్నారా అని కలెక్టర్ ఫీల్డ్ అసిస్టెంట్ ను అడిగి తెలుసుకున్నారు.. ఆర్థిక సంవత్సరం మార్చి తో ముగియనందున కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలో జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ డ్వామా పిడి ని ఆదేశించారు.. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో వ్యవసాయ పనులు ఉండవు కాబట్టి ఈ మూడు నెలల్లో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒకరికి ఎక్కువ సంఖ్యలో ఉపాధి పనులు కల్పించాలని కలెక్టర్ డ్వామా పిడి ని ఆదేశించారు.. ఫామ్ పాండ్ లను కర్నూలు జిల్లా లో ఒకప్పుడు బాగా చేసేవారని, అదే విధంగా ఇప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం ఫామ్ పాండ్ లను తవ్వి నీటిని నిలువ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు...

### పలుగు చేత పట్టిన జిల్లా కలెక్టర్

ఉపాధి హామీ పనులను పరిశీలించిన సందర్భంలో జిల్లా కలెక్టర్ కాసేపు పలుగు చేత పట్టి కూలీలతో కలిసి మట్టి తవ్వి వారితో ముచ్చటించారు.. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డీఓ సందీప్, డ్వామా పిడి వెంకటరమణయ్య, తహశీల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఎంపిడిఓ సుహాసిని, డ్వామా ఎపిడి లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడిని జయిద్దాం.. ఉత్తీర్ణత సాధిద్దాం

**:- మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ సింధుజ ఓంకారం**




**బండి ఆత్మకూరు, మార్చి 4, (రిపబ్లిక్ న్యూస్):-** పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని మానసిక వైద్య నిపుణురాలు,శాంతిరాం మెడికల్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సింధుజ ఓంకారం అన్నారు. విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడి, భయం, ఆందోళన వంటి ఆత్మ న్యూనత భావానికిలోనై అనుకున్న లక్ష్యాన్ని సాధించడంలో విఫలమవుతున్నారని ఆమె తెలిపారు. మంగళవారం స్థానిక కస్తూరిబా పాఠశాలలో ఎస్ ఓ దాక్షాయని ఆధ్వర్యంలో ఆమె విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినిలకు పలు కీలక సూచనలు చేశారు.పరీక్షలపై ఎలాంటి భయం, ఆందోళనకు గురికావద్దని చెప్పారు. ముఖ్యంగా ఒత్తిడి జయించినప్పుడే మన అనుకున్న లక్ష్యాన్ని అవలీలగా చేరుకోవచ్చన్నారు. ప్రస్తుతం ఒత్తిడిని జయించి మనం మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పదవ తరగతి విద్యార్థినిలకు సూచించారు. ప్రణాళిక బద్ధంగా చదివితే విజయం మీ సొంతం అవుతుందన్నారు. కానీ ఒత్తిడితో మీరు ఎన్ని గంటలు చదివిన పరీక్షల సమయంలో చదివిన జవాబులు పరీక్షల్లో రాయలేని పరిస్థితి ఏర్పడి ఆందోళనకు గురవుతుంటారని ఆమె చెప్పారు. ఒత్తిడి జయించేందుకు యోగ, ధ్యానం చేయడం వంటి కార్యక్రమాలతో పాటు సమతుల ఆహారం తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్నారు. ఈ మధ్యకాలంలో విద్యార్థులు మొబైల్ ఫోన్, ఇంటర్నెట్ సామాజిక మాధ్యమాల్లో పరీక్షలకు సంబంధించిన విషయాలను తెలుసుకునేందుకు శోధించడం వాటి వల్ల మరింత భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులపై ప్రభుత్వ అధికారులు నూతన వాహన చట్టాలతో చేసిన దాడులు ఆపాలి

**పత్తికొండ,: మార్చి0 4 (రిపబ్లిక్ న్యూస్)**




ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అనుబంధం తాలూకా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఆటో కార్మికులు స్థానిక చదువుల రామయ్యా భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి నాలుగు స్తంభాల దగ్గర ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు జి. నెట్టేకంటయ్య అధ్యక్షతన జరిగినధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్. క్రిష్ణయ్య, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి ఎం.రంగన్నలు పాల్గొని వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 894 గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి నూతన చట్టాలు జీవో నెంబర్ 21%ఽ%31పేరుతో భారీ జరిమానాలు విధిస్తూ ఆటో కార్మికులను వేధిస్తున్నారన్నారు.తక్షణమే అధికారులు ఆటోలపై చేస్తున్న దాడులను ఆపి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో రంగాన్ని కాపాడాలని కోరారు.ఆటో డ్రైవర్స్ %ఽ% మోటారు కార్మికులకు ప్రభుత్వం వాహన మిత్ర వెంటనే ఇవ్వాలని, అలాగే జి.ఓ.నెం.21%ఽ%31 రద్దు చేయాలన్నారు. అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం హామీని ప్రభుత్వం పునరాలచించాలని సూచించారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే ఆటో డ్రైవర్స్ %ఽ%మోటారు కార్మికులకు వాహనమిత్ర 15 వేల రూపాయలు ఇస్తామని, భారీగా జరిమానాలు పెంచే జి.ఓ. నెం.21%ఽ% 31 రద్దు చేస్తామని, డ్రైవర్లకు సంక్షేమ బోర్డు చేస్తామని, డీజిలు పెట్రోలు ధరలు తగ్గిస్తామని, టాటా మ్యాజిక్ వ్యాన్లు, జీపులు, కార్లుకు గ్రీన్ ట్యాక్స్, లేబర్ ట్యాక్స్, థర్డ్ పార్టీ ఇన్స్యూరెన్స్, టోల్ గేట్ ఫీజులు తగ్గిస్తామని హామీ ఇచ్చి, చంద్రబాబు అధికారంలోకి వచ్చి 8 నెలలు దాటినా ఒక్క హామీ కూడా అమలు చేయకుండా డ్రైవర్లను నమ్మించి మోసం చేశారని దుయ్య పట్టారు.

# ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధనవంత్రి హాల్ లో మినిస్ట్రియల్ స్టాఫ్ తో సమీక్ష సమావేశం

**కర్నూలు ప్రతినిధి మార్చి 0 4 (రిపబ్లిక్ న్యూస్)**






కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధనవంత్రి హాల్ లో మినిస్ట్రియల్ స్టాఫ్ తో సమీక్ష సమావేశం నిర్వహించి ఆసుపత్రి సిబ్బంది ప్రతి ఒక్కరు సమయాపాలల్లో ఉండాలని వారికి నిర్ణయించిన సమయంలో అందుబాటులో ఉండాలన్నారు. ఆసుపత్రి సిబ్బంది ప్రతి ఒక్కరూ %ఖీ=ూ% మరియు అటెండెన్స్ తప్పకుండా వెయ్యాలన్నారు.

1.ఆసుపత్రికి వచ్చే ప్రజలు మరియు ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే వాటిని త్వరగా పూర్తి చేయాలని ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు.

2.అటెండర్స్ డ్రెస్ కోడ్ మరియు ఐడి కార్డ్ మైంటైన్ చేయాలన్నారు, వారు సమయపాలనలో ఉండాలన్నారు లేనియెడలా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

3.ఆసుపత్రికి సంబంధించిన ప్రతి ఫైలు మరియు వర్క్ కాన్ఫిడెన్షియల్ గా మైంటైన్ చేయాలన్నారు లేని ఎడల వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

4.కోర్టు కేసులు మరియు బడ్జెట్ ఫైల్స్, అత్యవసర మందులకు సంబంధించిన ఫైల్ లను త్వరగా పూర్తి అయ్యేటట్లు చూసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు.

5.ఆసుపత్రి సిబ్బందికి ఇచ్చిన సబ్జెక్ట్ ఫైళ్లపై పనితీరు మెరుగుపరుచుకొని ఆయా శాఖలకు సంబంధించిన పర్ఫామెన్స్ పెంచుకోవాలన్నారు. సిబ్బంది పనితీరు మెరుగుపరచకపోతే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ కార్యక్రమానికి డిప్యూటీ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, ఆసుపత్రి ఏడి, మల్లేశ్వరమ్మ, ఏవో, శ్రీనివాసులు, ఆఫీస్ అకౌంటెంట్స్, శ్రీనివాసులు, లతీఫ్ బేగ్, మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతికి ప్రతిరూపం శ్రీమద్రామాయణం

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**

**లక్ష్మాపురంలో ఘనంగా ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.**





నందికొట్కూరు:పతినిధి మార్చి 4 (రిపబ్లిక్ న్యూస్) ఎన్ని తరాలు మారినా, యుగాలు మారినప్పటికీ శ్రీమద్రామాయణం భారతీయ సంస్కృతికి ప్రతిరూపంగానే ఉంటుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, పగిడ్యాల మండలం, లక్ష్మాపురం గ్రామంలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల ప్రారంభోత్సవ సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం ఎస్. భానోజీరావు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిరిగిరి సుజాత, ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర్ రెడ్డి, కొమారి ఆంజనేయులు, ఎల్. మద్దిలేటి గౌడ్, కె.వెంకటేశ్వర్లు, తూర్పాటి సామన్న, శరబన్న, యం.స్వామన్న, కాశయ్యా చారి, నరేంద్ర గౌడ్, తిరుపతయ్య, రాముడు గౌడ్, ఆదినారాయణ, లక్ష్మాగౌడ్, నారాయణ గౌడ్, గోవిందు, లక్ష్మరాముడుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు.

**రేపటి నుండి ఈనెల 25 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు.**

**31 పరీక్ష కేంద్రాలలో, 18880 మంది విద్యార్థులు రాయనున్న పరీక్షలు.**

**ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 వరకు పరీక్ష.**

**పరీక్ష కేంద్రం వెలుపల ప్రాంతంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు.**

**జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్.**





**ఆదిలాబాద్‌బ్యూరో మార్చి 04 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-** రేపటినుండి ఈనెల 25వ తారీకు వరకు జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్ష లు ప్రారంభమవుతున్న సందర్భంగా పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. పరీక్ష కేంద్రాల వెలుపల ప్రాంతాలలో పోలీసు సిబ్బంది బందోబస్తులో ఉంటారని తెలియజేశారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లను, ఇంటర్నెట్ సెంటర్లను మూసి ఉంచాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల లోనికి సెల్ఫోన్లో ఎదర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా 31 పరీక్ష కేంద్రాలలో 18880 మంది విద్యార్థులు పరీక్షలను రాస్తున్నట్లు తెలియజేశారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. విద్యార్థులు వీలైనంత త్వరగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలియజేశారు. పరీక్ష కేంద్రం లోపల సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుంది తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ప్రజలు 500 మీటర్ల వరకు గుమ్మిగూడి ఉండకుండా ఉండాలని తెలిపారు. పరీక్షా కేంద్రం లోనికి వెళ్లే సమయంలో ప్రధాన గేటు వద్ద జిల్లా పోలీసులు బృందం తనిఖీ నిర్వహిస్తుందని వారికి సహకరించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి సౌండ్ సిస్టలకు అనుమతి లేదు. పరీక్ష కేంద్రాల వద్ద గల మైదానాలలో ఎలాంటి క్రీడలకు అనుమతి లేదు, వాటిలో ఇతరులకు అనుమతి ఉండదు. పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు ఎదురకుండా ట్రాఫిక్ సిబ్బందితో పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులందరూ పరీక్షలలో తమ ఉత్తమ ప్రతిభ కనబరచాలని ముందుగా అందరికీ శుభాభినందనలు తెలియజేశారు.

# వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వేకు ప్రజల సహకరించాలి

**నగరపాలక సంస్థ కమీషనరు యస్.రవీంద్రబాబు**

**కర్నూల్ మార్చి 4 (రిపబ్లిక్ న్యూస్):**




మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రివ నారా చంద్రబాబు ఆదేశాల అనుసరించి పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రతి సచివాలయం పరిధిలో వర్క్ ఫ్రమ్ హోూమ్ సర్వే ప్రారంభమైనదని, దీనికి నగర ప్రజలు సహకరించాలని నగరపాలక సంస్థ కమీషనరు శ్రీ యస్. రవీంద్రబాబు కోరారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో 2,73,576 మంది వర్క్ ఫ్రమ్ హోూమ్ చేయుచున్నారని తెలియవచ్చినది కావున వర్క్ ఫ్రమ్ హోూమ్ సర్వే కు వచ్చే సచివాలయ ఉద్యోగస్థులకు సహకరించవలసిందిగా కోరడమైనది. ఈ సర్వే కు18 -50 సంవత్సరాల వయో పరిమితి ఉండి నిరుద్యోగులుగా ఉన్నవారు అర్హులు మరియు ఐటి సెక్టార్ నందు అన్ని సౌకర్యములు ఉన్నావా, లేదా తెలుసుకొని వారికీ అన్ని ఐటి సెక్టార్ సౌకర్యంలు కల్పించబడునని తెలియచేయడమైనది. కావున ప్రతి ఒక్కరు వర్క్ ఫ్రమ్ హోూమ్ సర్వే కు సహకరించి మరియు మార్చి, 10వ తేది వరకు ఈ సర్వే జరుగునని తెలియచేయడమైనది .

# నేటి నుంచి తెలంగాణ ఇంటర్ పరీక్షలు

హైదరాబాద్ : రాష్ట్రంలో ఇంటర్మీడియేట్ పరీక్షలు బుధవారం(మార్చి 5) నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 29 వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలను నిర్వహిస్తారు. ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ పరీక్షల నిర్వహణకు రాష్ట్రవ్యాప్తంగా 1,532 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలకు మొత్తం 9,96,971 మంది విద్యార్థులు హాజరుకానుండగా, అందులో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 4,88,448 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 4,40,788 మంది ఉన్నారని అన్నారు. ప్రతీ పరీక్షా కేంద్రాలలో 5 నుంచి 6 సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇంటర్ బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ ద్వారా పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించనున్నారు.

కమాండ్ కంట్రోల్‌లో 31 స్క్రీన్లతో పరీక్షా కేంద్రాలు పర్యవేక్షించేలా ఏర్పాటు చేశారు. ప్రతీ పరీక్ష కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్(బిఆన్ఎస్ 163) అమలులో ఉంటుంది. మానసిక సమస్యలు, పరీక్షల ఒత్తిడితో



ఇతర సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థులకు కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారు. ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థులు 9240205555 నెంబర్లకు ఫోన్ చేయవచ్చు. ఈసారి పరీక్షా కేంద్రాల గుర్తింపు కోసం హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్‌లను ముద్రించడం విశేషం. హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ కోసం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. దాంతోపాటు విద్యార్థుల ఫోన్లకే ఇంటర్మీడియేట్ హాల్ టికెట్లు పంపించారు. విద్యార్థులు ఎస్ఎంఎస్ లింకుపై క్లిక్ చేసి విద్యార్థులు హాల్ టికెట్ నెంబర్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఐదు నిమిషాల వరకు గ్రేస్ టైం

ఇంటర్ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు జరుగుతాయి. విద్యార్థులు ఉదయం 8.45 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. అయితే ఉదయం 9 గంటల తరువాత 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన వారిని కూడా కూడా అనుమతిస్తామని ఇప్పటికే ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య వెల్లడించారు. విద్యార్థులకు 1,2 నిమిషాలు నుంచి 5 నిమిషాల వరకు గ్రేస్ టైమ్ ఇస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులు పరీక్షా సమయం కంటే ముందే పరీక్షా కేంద్రాలకు వస్తే ఒఎంఆర్ షీట్ ప్రశాంతంగా నింపుకోవచ్చని, హడావుడి ఉండదని చెప్పారు. అందుకే ఉదయం 8.45 గంటల వరకు విద్యార్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోని మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్స్ వస్తువులు, ప్రింటెడ్ మెటీరియల్స్‌ను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఉండదని చెప్పారు.

# రెవెన్యూ శాఖకు సంబంధించి అర్జీలను
# గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలి

**నియమ నిబంధనల ప్రకారం రైతులకు ఇబ్బందులు కలగకుండా రీ సర్వే పక్కాగా నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**

కర్నూలు, ప్రతినిధి మార్చి 04:(రిపబ్లిక్ న్యూస్) రెవెన్యూశాఖకు సంబంధించి వచ్చే అర్జీలను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. మంగళవారం వెల్దుర్తి తహశీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కి సంబంధించి వెల్దుర్తి మండలంలో మాత్రం సర్వే కి సంబంధించిన అర్జీల పరిష్కారం గడువు దాటడం తో కలెక్టర్ సర్వేయర్ పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.. సర్వేయర్ కు షోకాజ్ నోటీసులు జారీ చేసి, సంజాయిషీ అడగాలని కలెక్టర్ కర్నూలు ఆర్ డి ఓ ను ఆదేశించారు... రీ సర్వే గ్రామసభలు, రెవెన్యూ సదస్సులకి సంబంధించిన వివరాలు గ్రామాల వారీగా లేకపోవడంతో కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. నివేదికలను సక్రమంగా రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జిల్లాలో రెవెన్యూ సర్వీస్ లకి సంబంధించి ఇంటిగ్రేటెడ్ సర్వీస్ లకు సంబంధించిన దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ లో 85 గడువు దాటి ఉన్నాయని, ఈ అంశం పై సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను, ఫోన్ ద్వారా డిఆర్వో ను ఆదేశించారు... పీజీఆర్ఎస్ కి సంబంధించి ఒక అర్జీ విలేజ్ సర్వేయర్ లాగిన్ లో చాలా రోజుల నుండి పెండింగ్ లో ఉండడం గమనించి వెంటనే ఆ విలేజ్ సర్వేయర్ ను సస్పెండ్ చేయాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు...పీజీఆర్ఎస్ కి సంబంధించి అర్జీల



వివరాలపై వీఆర్వో లకు పూర్తి అవగాహన ఉండాలని కలెక్టర్ ఆదేశించారు...వెల్దుర్తి మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన గ్రామంలో రీ సర్వే పనులు ఏ విధంగా జరుగుతున్నాయి? గ్రౌండ్ ట్రూతింగ్ పనులు మొదలు పెట్టారా? రోజుకి ఎన్ని ఎకరాలు రీ సర్వే చేస్తున్నారు? ఎన్ని రోవర్లు ఉన్నాయి?ఎన్ని టీమ్ లు ఉన్నాయి? గ్రౌండ్ వ్యాలిడేషన్ కి ఎంత సమయం పడుతోంది? రీ సర్వే సమయంలో రైతులకు ముందుగానే నోటీసులు ఇస్తున్నారా?? అనే విషయాలను కలెక్టర్ తహశీల్దార్, మండల సర్వేయర్ లను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం కార్యాలయ సిబ్బంది గదులను పరిశీలిస్తూ ఎంతమంది వీఆర్వోలు ఉన్నారు? కార్యాలయంలో సిబ్బంది ఎంతమంది ఉన్నారు అని కలెక్టర్ తహశీల్దార్ ను ఆరా తీశారు. కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ వద్ద ఉన్న మ్యూటేషన్ రికార్డ్స్ ను పరిశీలిస్తూ, ప్రతి మ్యూటేషన్ కు పక్కగా ఫైళ్లు నిర్వహించాలని,పి జి ఆర్ ఎస్ కు సంబంధించి వచ్చిన దరఖాస్తులను రిజిస్టర్%అశీశీ% నమోదు చేసుకోవాలని, రికార్డ్స్ జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ చల్లా








కళ్యాణి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, మండల తహసిల్దార్ చంద్రశేఖర వర్మ, ఎంపీడీవో సుహాసిని, తదితరులు ఉన్నారు.

## ఆశా కార్యకర్తల మాసంతపు సమీక్ష సమావేశం






**కర్నూలు ప్రతినిధి మార్చి0 4 రిపబ్లిక్ న్యూస్:** ఉల్లిందకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల మొదటి మంగళవారం నిర్వహించే ఆశా కార్యకర్తల మాసంతపు సమీక్ష సమావేశం డాక్టర్. శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సామాజిక ఆరోగ్య అధికారులకు, ఆరోగ్య కార్యకర్తలకు ఆశా కార్యకర్తలకు సమావేశం నిర్వహించినారు, ముఖ్య అతిథిగా జిల్లా సంచార చికిత్స కార్యక్రమ అధికారి డాక్టర్. రఘుగారు పాల్గొన్నారు, అనంతరం మాట్లాడుతూ రక్తహీనత మహిళల్లో అధికంగా ఉంటుంది. స్త్రీ రసజ్వాల అయినప్పటినుండి ప్రతి నెల ఋతుస్రావం వచ్చినప్పుడు రక్తం కోల్పోవలసివుంటుంది.ఈ నేపథ్యంలో రక్తహీనతను తగ్గించే ఆహారం తీసుకోవాలని సూచించారు.కానీ ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యల కారణంగా మహిళలు పోషకాహారానికి దూరంగా వుంటున్నారు. ఈ కారణంగా వారిలో రక్తహీనత యెక్కువగా వుంటుంది.సాధారణ మహిళాతో పాటు గర్భిణికి హిమో గ్లోబిన్ 12కి పైగానే ఉండేటట్లు చూసుకోవాలి.గర్భిణీలు పేదవారైతే అంగన్వాడీలో ఆహారం తీసుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో ఇచ్చే ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలను వైద్యులు సూచించిన మేరకు క్రమం తప్పకుండ వాడాలి. రక్త హీనత లక్షణాలుబీ-1.మంద కోడిగా ఉండడం 2. త్వరగా నీరసపడి, అలసిపోవడం 3. దేనిమీద శ్రద్ధ, ఆసక్తి లేకపోవడం 4. కొద్ది శ్రమకే ఊపిరి అందనట్లు ఉండడం 5. గుండె వేగంగా కొట్టుకోవడం 6. చికాకుగా ఉండడం 7.మానసిక అస్థిరత 8. యెప్పుడు నిద్రపోవడం 9. ఆకలి మందగించడం 10. తలపోటు 11.యే పని చేయ లేక పోవడం 12. కళ్ళు,నోరు,నాలుక పాలీ పోయి ఉండడం 13. గోర్లు పాలిపోవడం తదితర లక్షణాలు ఉంటాయని తెలిపినారు. ఈ కార్యక్రమములో ఎంపీహెచ్ ఇ ఓ విజయకుమార్ గారు, క్షేత్ర స్థాయి పర్యవేక్షకురాలు మద్దమ్మ మరియు ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

## కొత్తూరు సుబ్బరామునికి 1 kg 50 గ్రా వెండిపడిగె వితరణ .



పాణ్యం ప్రతినిధి, మార్చి04,ప్రజా రిపబ్లిక్ న్యూస్,: పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి 1 kg 50 గ్రాములు వెండి నాగపడిగను మంగళవారం భక్తులు వితరణ చేశారు. నంద్యాల పట్టణం రైతునగరంకు చెందిన గాధంశెట్టి శ్రీనివాసులు వారి కుటుంబసభ్యులు శ్రీ స్వామి వారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 1 kg 50 గ్రాముల వెండి నీడపడిను ఆలయ అధికార అర్చక సిబ్బందికి అంద జేశారు. వారికి ఆలయ మర్యాదలతో పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యమమునకు దాత కుటుంబ సభ్యులు, అర్చకులు, గణేష్ స్వామి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదోనికి పోసాని తరలింపు

గుంటూరు,మార్చి04,ప్రజా రిపబ్లిక్ న్యూస్,:సినీ నటుడు పోసాని కృష్ణమురళిని వరుస కేసులు వెంటాడుతున్నాయి. రోజుకు ఒక జైలు అన్నట్టుగా ఆయన జీవితం మారిపోయింది. అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో నరసరావుపేట పీఎస్ లో నమోదైన కేసులో పోసాని గుంటూరు జైల్లో ఉన్నారు. మరోవైపు కర్నూలు జిల్లా ఆదోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో కూడా పోసానిపై కేసు నమోదయింది. దీంతో, ఆదోని త్రీ టౌన్ పోలీసులు గుంటూరు జిల్లా జైల్లో ఉన్న పోసానిని పీటీ వారెంట్పై అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం గుంటూరు నుంచి ఆయనను ఆదోనికి తరలించారు.

## విద్యుత్ ఛార్జీలను పెంచేది లేదు

**మండలిలో స్పష్టం చేసిన మంత్రి గొట్టిపాటి**



అమరావతి,మార్చి04,ప్రజా రిపబ్లిక్ న్యూస్,: కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచలేదని, పెంచదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపు పాపం మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదే అని, వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారన్నారు. విద్యుత్ ఛార్జీలు వాళ్లే పెంచి, వాళ్లే ధర్నాలు చేసి, వాళ్లే ప్రశ్నలు అడగడం ఒక వింత పరిస్థితి అని మంత్రి గొట్టిపాటి విమర్శించారు.విద్యుత్ ఛార్జీల పెంపు అంశంపై ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ప్రశ్నోత్తరాలు కొనసాగాయి. సభ్యుల ప్రశ్నలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి సమాధానం ఇచ్చారు. ఈ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచబోదు. ప్రభుత్వం దానికి కట్టుబడి ఉంది. గత కౌన్సిల్ సమావేశాల నుంచి పదే పదే సత్యదూరమైన ప్రచారం చేస్తున్నారు. వారు పెంచిన విద్యుత్ చార్జీలకు వారే ధర్నాలకు పిలుపునిస్తున్నారు, వాళ్లే ప్రశ్నలు వేస్తున్నారు. వైసీపీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. 2023-24 లోనే 15 వేల కోట్ల భారాలు వేశారు. రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడిదారులను తరిమికొట్టారు. కృష్ణపట్నం, వీటీపీఎస్ ఎ÷-లాంట్లను గత టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి చేయాలని చూస్తే.. ఆ తర్వాత వచ్చిన వైసీపీ షట్ డౌన్ చేసింది. విద్యుత్ వ్యవస్థలను నిర్వీర్యం చేసిన ఘటన వైసీపీది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సొంతగా తయారీపై దృష్టి పెట్టింది. రైతులకు పగటి పూట కరెంట్ ఇచ్చేందుకే కృషి చేస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచలేదు, పెంచదు' అని మంత్రి గొట్టిపాటి చెప్పారు.

## మహిళల రక్షణ కోసం శక్తియాప్: అనిత



అమరావతిమార్చి04,ప్రజా రిపబ్లిక్ న్యూస్,: మహిళలపై లైంగిక వేధింపులు అరికట్టేందుకు, పని ప్రదేశాలలో వారికి రక్షణ కల్పించేందుకు కొత్తగా 'శక్తి' యాప్ను తీసుకొస్తున్నామని ఏపీ హోంశాఖ మంత్రి అనిత తెలిపారు. మహిళా దినోత్సవం రోజున ఈ యాప్ను సీఎం చంద్రబాబు ప్రారంభించబోతున్నారని వెల్లడించారు. మహిళలపై లైంగిక వేధింపులు, దిశ చట్టంపై శాసనమండలిలో వైకాపా ఎమ్మెల్సీ వరుదు కల్యాణి అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. గత ప్రభుత్వం దిశ చట్టానికి చట్టబద్ధత కల్పించిందో లేదో గుండెలపై చేయి వేసుకొని చెప్పాలని అనిత నిలదీశారు.

# జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య ఉండకూడదు

**మండల స్పెషల్ ఆఫీసర్లు ఆయా మండలాల్లోని అన్ని గ్రామాలకు వెళ్లి తాగునీటి పరిస్థితులపై నివేదిక ఇవ్వండి**

**ఉపాధి హామీ పథకం కింద రోజూ లక్ష మందికి పని కల్పించాలి**

**రెవెన్యూ సర్వీస్ లను గడువు లోపు అందించాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, ప్రతినిధి మార్చి 04: (రిపబ్లిక్ న్యూస్)**

జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మండల స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు.మంగళవారం తాగునీటి పరిస్థితి, %మీవీజు% సర్వే, %ూ+=ూ%, రెవెన్యూ సర్వీస్ లు,%చీ=జు+ూ% తదితర అంశాలపై మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవో లు, తహసీల్దార్ లు, %=ఔ% ఇంజనీర్లు, మునిసిపల్ కమిషనర్ లు తదితరులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి అంశం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, ఇందుకు సంబంధించి ప్రతికూల వార్త ఏది వచ్చినా, మండల స్పెషల్ ఆఫీసర్ ను అడుగుతానని కలెక్టర్ స్పష్టం చేశారు.. వచ్చే మూడు నెలల్లో మండల స్పెషల్ ఆఫీసర్ లు తాగునీటి సమస్యల మీద ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా మండలాల పరిధిలోని అన్ని గ్రామాలను మండల స్పెషల్ ఆఫీసర్లు వెంటనే సందర్శించి, అక్కడ తాగునీటి పరిస్థితులను గురించి పరిశీలించాలన్నారు.. చిన్నచిన్న మరమ్మతులు ఉంటే 15 ఫైనాన్స్ కమిషన్ నిధులతో మరమ్మతులు చేయించాలన్నారు.. %జూఔ% స్కీమ్స్ కు సంబంధించి మండల నిధులు లేదా జిల్లా పరిషత్ నిధులతో మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ సోర్స్ లేకపోతే ట్రాన్స్పోర్టేషన్ కు ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..సబ్ కలెక్టర్, ఆర్డీవో లు కూడా ఈ అంశంపై ప్రత్యేక దృష్టిసారించి మండల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీలు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లతో సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు..జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఇప్పటివరకు రోజూ 68 వేల మందికి మాత్రమే పనులు కల్పించామని, రోజూ లక్ష మందికి పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపీడీవోలను ఆదేశించారు. ఈ మూడు నెలలు వేరే పనులు ఉండవు కాబట్టి, జాబ్ కార్డులు ఉన్న వారందరికీ పనులు




కల్పించాలన్నారు. ఆదోని, పెద్ద కడుబూరు, కోసిగి, కౌతాళం, పత్తికొండ, తుగ్గలి మండలాలు పని కల్పించడంలో వెనుకబడి ఉన్నారని, ఆయా మండలాల ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి సారించి పనులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు..రెవెన్యూ సర్వీస్ లు బియాండ్ ఎస్ ఎల్ ఏ కు వెళ్లిపోయాయి, అయినా ఎందుకు చర్యలు తీసుకోలేదని కలెక్టర్ తహసీల్దార్లను ప్రశ్నించారు.. బియాండ్ ఎస్ఎల్ఏ కి వెళ్ళిన తహశీల్దార్ల మీద చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జేసీ ని ఆదేశించారు. సబ్ కలెక్టర్, ఆర్డీవోలు ఈ అంశంపై ప్రత్యేకంగా సమీక్ష చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. పెద్దకడబూరు, దేవనకొండ, చిప్పగిరి, పత్తికొండ తహసిల్దార్లకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డీవో లను ఆదేశించారు.

ప్రతి నియోజకవర్గంలో ఒక ఎమ్ ఎస్ ఎం ఈ పార్క్ ఏర్పాటుకు వెంటనే భూమిని గుర్తించి నివేదిక పంపాలని కలెక్టర్ ఆదేశించారు..

ఎంఎస్ఎంఈ సర్వే ను ఈ ఈవారం ఆఖరిలోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు ఇంకా 33000 సర్వే కి సంబంధించి పెండింగ్ ఉన్నాయని, వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆదోని,ఆలూరు, సి.బెలగల్, దేవనకొండ, గోనెగుండ్ల , గూడూరు మున్సిపాలిటీ, కోసిగి, కౌతాళం, కర్నూలు రూరల్ కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్లలో ఎక్కువ సంఖ్యలో పెండింగ్ ఉన్నాయని, సీరియస్గా తీసుకొని ఈ వారం ఆఖరిలోపు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. మూడు నెలల నుంచి చెప్తున్నా, సర్వేను పూర్తి చేయలేదని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపీడీవోలపై ఆగ్రహం వ్యక్తం చేశారు..వీరి నుండి వివరణ కోరాలని జెడ్పి సీఈఓ ను ఆదేశించారు. జిల్లాలో 0 నుండి 6 ఏళ్ళ పిల్లల ఆధార్ ఎన్రోల్మెంట్ లో చాలా వెనుకబడి ఉన్నామని, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.. జీరో నుండి 6 ఏళ్ల పిల్లలకు ఎంతమంది కి ఆధార్లు ఉన్నాయో తేల్చాలని, ఆధార్ లేని వారికి బర్త్ సర్టిఫికెట్లు తీసుకొని, అప్డేట్ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.. గ్రామాల వారీగా యాక్షన్ ప్లాంట్ రూపొందించుకుని ఆధార్ ఎన్రోల్మెంట్ చేయాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి, ఎంపీడీవో లను ఆదేశించారు.

%ూ%4 సర్వే లో మంత్రాలయం, కౌతాళం, నందవరం మండలాలు వెనుకబడి ఉన్నాయని, త్వరితగతిన సర్వే ను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..16 మండలాలు 90 శాతం పైన, మిగిలిన 7 మండలాలు 80 శాతం పైన సర్వే పూర్తి చేశాయని కలెక్టర్ తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, జడ్పి సీఈఓ నాసర రెడ్డి, సబ్ కలెక్టర్ , ఆర్డీవో లు తదితరులు పాల్గొన్నారు.




# ఛాంపియన్స్ ట్రోఫీ
# ఫైనల్‌కు భారత్

- దుబాయ్ లో తొలి సెమీస్
- టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆసీస్
- 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌట్
- 48.1 ఓవర్లలో టార్గెట్ ఛేదించిన టీమిండియా
- మరోసారి మెరిసిన కోహ్లీ
- రాణించిన శ్రేయస్ అయ్యర్, అక్షర్, రాహుల్, పాండ్యా
- సెమీస్‌లో ఆస్ట్రేలియాపై గ్రాండ్ విక్టరీ
- 4 వికెట్ల తేడాతో ఘన విజయం





విరాట్ కోహ్లీ 84

**ఛాంపియన్స్ ట్రోఫీ తొలి సెమీఫైనల్లో టీమిండియా ఆస్ట్రేలియాపై 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో ఆదివారం జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్‌కు చేరుకుంది. 265 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత జట్టు 48 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది.**

విరాట్ కోహ్లీ 84 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆడమ్ జంపా బౌలింగ్‌లో బెన్ ద్వార్షిస్‌కు క్యాచ్ ఇచ్చాడు. విరాట్ కాకుండా అక్షర్ పటేల్ 27, శ్రేయాస్ అయ్యర్ 45, కెప్టెన్ రోహిత్ శర్మ 28 పరుగులు చేయగా, శుభ్మాన్ గిల్ 8 పరుగులు చేసి ఔటయ్యాడు. అక్షర్ ను నాథన్ ఎల్లిస్ బౌలింగ్ లో బౌల్డ్ చేయగా, శ్రేయాస్ ను ఆడమ్ జంపా బౌలింగ్ లో బౌల్డ్ చేశాడు. కొన్నోలీ బౌలింగ్‌లో రోహిత్ కూపర్ ఎల్బీగా వెనుదిరిగాడు. అంతకుముందు ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఆ జట్టు 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ స్టీవ్ స్మిత్ 96 బంతుల్లో 73 పరుగులు చేశాడు. అలెక్స్ కారీ 61 పరుగులు, ట్రావిస్ హెడ్ 39 పరుగులు చేశారు. భారత్ తరఫున మహ్మద్ షమీ 3 వికెట్లు పడగొట్టాడు. రవీంద్ర జడేజా, వరుణ్ చక్రవర్తి చెరో 2-2 వికెట్లు పడగొట్టారు. మ్యాచ్ లో టీమిండియా బౌలర్లు అదరగొట్టారు. ఒక దశలో 300 పరుగులు చేసేలా కనిపించిన ఆసీస్ కు చివరి ఓవర్లలో కళ్లెం వేశారు. టాస్ గెలిచి బ్యాటింగ్ కు దిగిన ఆస్ట్రేలియా 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ స్టీవ్ స్మిత్ (96 బంతుల్లో 73బీ 4 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్ గా నిలిచాడు. అలెక్స్ క్యారీ (57 బంతుల్లో 61బీ 8 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీతో రాణించాడు. ట్రావిస్ హెడ్ (39) దూకుడుగా ఇన్నింగ్స్ ను ఆరంభించినా వరుణ్ చక్రవర్తికి బలయ్యాడు. భారత బౌలర్లలో మొహమ్మద్ షమీ 3 వికెట్లు తీశాడు. వరుణ్ చక్రవర్తి, రవీంద్ర జడేజాలకు చెరో రెండు వికెట్లు లభించాయి. బ్యాటింగ్ కు దిగిన ఆస్ట్రేలియాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. మ్యాథ్యూ షార్ట్ స్థానంలో జట్టులోకి వచ్చిన కూపర్ (0) డకౌట్ అయ్యాడు. అయితే ఆ ఆనందం భారత బౌలర్లకు ఎంతో సేపు నిలవలేదు. హెడ్ హిట్టింగ్ మొదలు పెట్టాడు. ఎడాపెడా బౌండరీలు బాదాడు. దాంతో ఆసీస్ ఓవర్ కు 6 పరుగుల చొప్పున రన్ రేట్ ను మెయింటేన్ చేస్తూ ముందుకు సాగింది. అయితే వరుణ్ చక్రవర్తి డేంజరస్ హెడ్ ను అవుట్ చేశాడు. అనంతరం మార్నస్ లబుషేన్ (29)తో కలిసి స్మిత్ జట్టును ముందుకు నడిపాడు. వీరిద్దరు నెమ్మదిగా ఆడారు. అయితే కీలక సమయంలో లబుషేన్ అవుటయ్యాడు. ఆ వెంటనే ఇంగ్లీస్ (11) కూడా పెవిలియన్ కు చేరాడు. ఈ దశలో స్మిత్, అలెక్స్ క్యారీలు జట్టును ఆదుకున్నారు. వీరిద్దరు సమయోచితంగా ఆడారు. 30 ఓవర్లు దాటాకా వీరిద్దరు హిట్టింగ్ చేశారు. ఫలితంగా ఆస్ట్రేలియా 300 పరుగులు చేసేలా కనిపించింది. అయితే స్మిత్ ను షమీ అవుట్ చేశాడు. ఆ వెంటనే సిక్సర్ కొట్టి ఊపుమీద కనిపించిన మ్యాక్స్ వెల్ (7)ను అక్షర్ పటేల్ క్లీన్ బౌల్డ్ చేశాడు. ఇక చివర్లో అలెక్స్ క్యారీ అవుటవ్వడంతో ఆస్ట్రేలియా 264 పరుగులకు పరిమితం అయ్యింది.

.....



## రిషభ్ పంత్ కు బెస్ట్ ‘కమ్ బ్యాక్ ఆఫ్ ది ఇయర్’ అవార్డు!

టీమ్‌ఇండియా యంగ్ క్రికెటర్ రిషభ్ పంత్ అరుదైన ఘనత సాధించాడు. ప్రతిష్ఠాత్మక లారెస్ వరల్డ్ స్పోర్ట్స్ అవార్డ్స్ - 2025లో ‘కమ్ బ్యాక్ ఆఫ్ ది ఇయర్’ పురస్కారానికి నామినేట్ అయ్యాడు. భారత క్రికెటర్లలో పంత్ కంటే ముందు సచిన్ తెందూల్కర్ ఒక్కడే ఈ అవార్డుకు నామినేట్ కావడం విశేషం. ఏప్రిల్ 21న స్పెయిన్ రాజధాని మాడ్రిడ్ నగరంలో ఈ అవార్డ్స్ ప్రదానోత్సవ కార్యక్రమం జరగనుంది. రిషభ్ పంత్ 2022, డిసెంబరు 30న కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. అతడి మోకాలికి తీవ్ర గాయం కావడం వల్ల శస్త్రచికిత్స కూడా చేశారు. అతను పూర్తిస్థాయిలో కోలుకోవడానికి 14 నెలలు పట్టింది. 2024 ఐపీఎల్ సీజన్‌తో పంత్ తిరిగి గ్రౌండ్?లోకి అడుగుపెట్టాడు. ప్రస్తుతం రిషభ్ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం టీమ్‌ఇండియాతో కలిసి దుబాయ్‌లో ఉన్నాడు. లీగ్ దశలో పంత్‌కు ఒక్క మ్యాచ్‌లోనూ ఆడే అవకాశం దక్కలేదు. త్వరలో ప్రారంభం కానున్న ఐపీఎల్ 2025లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు కెప్టెన్?గా వ్యవహరిస్తున్నాడు.



## భారత్ - పాక్ తర్వాత ఇదే అసలైన మజానిస్తుంది

### రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజా

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా కీలక పోరుకు రంగం సిద్ధమైంది. ఆసీస్ - భారత్ మధ్య తొలి సెమీ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ గెలిచి ఫైనలిస్ట్ కు చేరుకోవాలని భారత క్రికెట్ అభిమానులంతా బలంగా ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజా కూడా భారత జట్టుకు ఆల్ ది బెస్ట్ చెప్పింది. ఆస్ట్రేలియాపై భారత్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేసింది. “కచ్చితంగా ఈ సెమీఫైనల్ మ్యాచ్ గెలవబోతున్నాం. భారత్ - పాక్ మ్యాచ్ తర్వాత క్రికెట్ లో ఆసక్తికరమైన పోరు భారత్ - ఆస్ట్రేలియా మధ్య ఉంటుంది. గత కొన్నేళ్లుగా భారత్ - ఆసీస్ మధ్య పోరు ఎంత థ్రిల్లింగ్ గా ఉంటున్నాయో చూస్తూనే ఉన్నాం. అయినా నేనొక్కదాన్నే కాదు, భారత క్రికెట్ ఫ్యాన్స్ అందరూ ఈ సెమీఫైనల్ ను అధిగమిస్తాం అనే ధీమాతోనే ఉన్నారు. నా తరఫున, ఈ ప్రపంచంలోని క్రికెట్ ఫ్యాన్స్ అందరూ తరఫున టీమిండియాకు ఆల్ ది బెస్ట్.” అని రివాబా జడేజా చెప్పుకొచ్చింది.ఈ సెమీ ఫైనల్ మ్యాచ్ దుబాయ్ వేదికగా జరగనుంది. అయితే దుబాయ్ పిచ్ స్పిన్‌కు సహకరిస్తున్న నేపథ్యంలో న్యూజిలాండ్‌కు అప్లై చేసిన ఫార్ములానే ఈ సెమీస్ మ్యాచ్ కు ఉపయోగించాలని మాజీలు సూచిస్తున్నారు. కివీస్ మ్యాచ్ లో నలుగురు స్పిన్నర్లతో ఆడి ఘన విజయం సాధించింది భారత్. అందుకే ఇప్పుడు ఆసీస్ మ్యాచ్ లోనూ నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగాలని అంటున్నారు.



## తెలుగుతెరపై వార్నర్ సందడి

హైదరాబాద్: మైదానంలో బ్యాట్‌తో అద్భుత ప్రదర్శన కనబరచే ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ వెండితెరపై సందడి చేయనున్నాడు. అదీ ఓ తెలుగు సినిమాతో తెరంగేట్రం చేస్తున్నాడు. నితిన్, శ్రీలీల హీరోహీరోయిన్లుగా నటిస్తున్న రాబిన్‌హుడ్ సినిమాలో వార్నర్ అతిథి పాత్రలో మెరిశాడు. ఈ విషయాన్ని సినిమా నిర్మాత రవిశంకర్ వెల్లడించాడు. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈనెలాఖరులో విడుదల కానుంది. ఇప్పటిదాకా సినిమాల్లో నటించకపోయినా వార్నర్‌కు టాలీవుడ్‌తో మంచి అనుబంధమే ఉంది. తెలుగు సినిమా హీరోల స్టయిల్స్‌ను అనుకరిస్తూ వార్నర్ చేసిన వీడియోలు ఇదివరకే సోషల్ మీడియాలో బాగా ప్రాచుర్యం పొందాయి.





## హత్య కేసులో రెజ్లర్ సుశీల్‌కు బెయిల్

న్యూఢిల్లీ: హత్య కేసులో నిందితుడిగా అభియోగాలు ఎదుర్కొంటున్న వెటరన్ రెజ్లర్ సుశీల్ కుమార్‌కు బెయిల్ లభించింది. ఈ కేసు విచారణలో భాగంగా మూడేళ్లుగా జైలు జీవితం గడుపుతున్న సుశీల్‌కి ఎట్టకేలకు బెయిల్ దొరికింది. ఢిల్లీలోని ఛత్రశాల్ స్టేడియంలో రెండు వర్గాల మధ్య జరిగిన కొట్లాటలో గ్రీకో రోమన్ రెజ్లర్ సాగర్ ధనకర్ (27) మృతి చెందాడు. సాగర్‌ను సుశీల్ వర్గం కొడుతున్న వీడియోలో అతడు కూడా ఉండడంతో పోలీసులు అరెస్టు చేశారు. గత ఏడాది జూలైలో ట్రయల్ కోర్టు సుశీల్‌కు బెయిల్‌ను నిరాకరించడం తెలిసిందే. సుశీల్‌తో పాటు మొత్తం 17 మంది ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.






# సిరాజ్‌తో డేటింగ్‌పై నోరువిప్పిన బిగ్‌బాస్ బ్యూటీ

ఇండియన్ స్టార్ క్రికెటర్‌లు, బాలీవుడ్ హీరోయిన్‌ల మధ్య డేటింగ్ వార్తలు రావడం సహజమే అన్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలువురు క్రీడ ప్రముఖులు సినీ నటుల మధ్య వార్తలు రాగా.. అందులో కొన్ని నిజం కూడా అయ్యాయి. అయితే తాజాగా స్టార్ క్రికెటర్ మొహమ్మద్ సిరాజ్‌తో బిగ్‌బాస్ 13 ఫేమ్ నటి మహిరా శర్మ డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వైరల్ అయ్యాయి. దీనికి ముఖ్య కారణం సిరాజ్, మహిరాలు ఇన్‌స్టాగ్రామ్ ఒకరినొకరు ఫాలో అవ్వడమే. అయితే ఈ ఫాలోయింగ్ లైక్‌ల వరకు వెళ్లడంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారా అని గాసిప్స్ స్టార్ట్ అయ్యాయి. అయితే ఈ పుకార్లపై తాజాగా స్పందించింది మహిరా శర్మ. బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. నేను ఎవరినీ డేట్ చేయడం లేదు. సిరాజ్‌తో డేటింగ్ అంటూ వస్తున్న వార్తలు నిజం కాదు. పబ్లిక్ ఫిగర్‌గా ఇలాంటి పుకార్లను ఎదుర్కోవడం సర్వసాధారణం. అభిమానులు తమకు నచ్చిన విధంగా ఎవరితోనైనా లింక్‌లు పెడుతారు. ఇంతకుముందు బిగ్ బాస్‌లో ఉన్నప్పుడు కూడా ఇలాంటివి జరిగాయంటూ మహిరా చెప్పుకోచ్చింది.

# టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్న సోనాక్షి సిన్హా




హిట్టు, ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు సుధీర్ బాబు. గతేడాది హరోంహర, మా నాన్న సూపర్ హీరో సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాగా.. ఇవి మిక్స్‌డ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. దీంతో ఎలాగైన హిట్ కొట్టాలనే కసితో ప్రస్తుతం జటాధర అనే సినిమా చేస్తున్నాడు. మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాకి వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తుండగా.. తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాతో బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మార్చి 08 నుంచి సోనాక్షి జటాధర షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు సమాచారం. కాగా దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇటీవలే హీరమండి: డైమండ్ బజార్ అనే వెబ్ సిరీస్‌తో వచ్చి సూపర్ హిట్ అందుకుంది సోనాక్షి.



# ఒకేసారి 500 మందితో హృతిక్, ఎన్‌టీఆర్ డ్యాన్స్

దేవరతో సాలిడ్ హిట్ అందుకున్న అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ప్రస్తుతం వార్ 2 సినిమాతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వార్ సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రంలో హృతికి రోషన్ కథానాయకుడిగా నటిస్తుండగా.. తారక్ కీలక పాత్రలో మెరుస్తున్నాడు. ఆదిత్య చోప్రా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. అయన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమాలో హృతిక్, ఎన్టీఆర్ మధ్య క్రేజీ డ్యాన్స్ సీక్వెన్స్ ఉండబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజాగా సినిమాలోని పాట కోసమే ఏకంగా 500 మంది డ్యాన్స్?ర్లను రంగంలోకి దింపినట్లు వార్తలు వస్తున్నాయి. 500 మంది డ్యాన్సర్లతో హృతిక్, ఎన్టీఆర్ డ్యాన్స్ చేస్తుంటే థియేటర్‌లు ఏ రేంజ్‌లో ఊగిపోతాయో అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. హృతిక్, ఎన్టీఆర్ మధ్య వచ్చే ఈ డ్యాన్స్‌లో మునుపెన్నడూ చూడని విధంగా ఓ సరికొత్త గీతాన్ని తీర్చిదిద్దుతుంది చిత్రబృందం. యష్‌రాజ్ స్టూడియోలో ప్రస్తుతం ఈ డ్యాన్స్ షూటింగ్ జరుగుతున్నట్లు సమాచారం.

# బిగ్‌బాస్9 సీజన్‌కు హోస్ట్‌గా విజయ్‌దేవరకొండ?



బుల్లితెర రియాలిటీ షో బిగ్ బాస్ తెలుగుకి ప్రేక్షకులలో మంచి ఫాలోయింగ్ ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు 8 సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకున్న ఈ షో 9వ సీజన్‌కి సిద్ధమవుతుంది. ఇక 9వ సీజన్ మరింత రసవత్తరంగా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే కొత్త సీజన్‌కి కొత్త హోస్ట్ రాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే వచ్చిన 8 సీజనలలో మొదటి సీజన్‌కి అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ హోస్ట్ చేయగా ఆ తర్వాత వచ్చిన సెకండ్ సీజన్‌కి నాని వ్యాఖ్యతగా వ్యవహారించాడు. ఇక మూడవ సీజన్ నుంచి ఇప్పటివరకు సక్సెస్‌ఫుల్ హోస్ట్‌గా రాణిస్తున్నాడు కింగ్ నాగార్జున. అయితే తాజాగా వచ్చే కొత్త సీజన్‌కి టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ హోస్ట్‌గా చేయబోతున్నట్లు తెలుస్తుంది. దీపికి సంబంధించిన వార్తలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక ఈ వార్త విన్న విజయ్ అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ చేయడం మొదలుపెట్టారు. కాగా ఇందుకు సంబంధించి బిగ్ బాస్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. విజయ్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరితో కింగ్‌డమ్ అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాను సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై సూర్య దేవర నాగవంశీ నిర్మిస్తుండగా.. అనిరుధ్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రం మే 30న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# కిరణ్ అబ్బవరం.. మళ్లీ స్పీడ్ పెంచేశాడు




టాలీవుడ్‌లో తనదైన మార్క్ తెచ్చుకున్న యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, తన కెరీర్‌ను మరింత స్ట్రాంగ్ గా సెట్ చేసుకునే ప్రయత్నంలో బిజీగా మారిపోయాడు. KA సినిమా ద్వారా మళ్లీ సక్సెస్ ట్రాక్‌లోకి వచ్చిన ఈ యువ హీరో, తాజాగా మూడు కొత్త సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. గత కొంతకాలంగా కిరణ్ తన కథల ఎంపిక విషయంలో కాస్త జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో తన తాజా ప్రాజెక్ట్స్ గురించి అధికారికంగా వివరాలు వెల్లడించకపోయినా, ప్రేక్షకుల్లో కిరణ్ అబ్బవరం తదుపరి ప్రాజెక్టులపై ఆసక్తి పెరిగిపోయింది. ప్రస్తుతం 'దిల్ రూబా' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న కిరణ్ అబ్బవరం, ఈ సినిమా విడుదల అనంతరం ర్యాంప్' షూటింగ్‌లో చేరనున్నారు. కొత్త దర్శకుడు నాని దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ఇండస్ట్రీలో మంచి క్రేజ్ ఉంది. అన్ని పర్ఫెక్ట్ గా ఉండే కథతో తెరకెక్కుతున్న ఈ సినిమాను రజేష్ దండా నిర్మిస్తున్నాడు. ఇది కిరణ్ అబ్బవరం కెరీర్‌లో కీలకమైన ప్రాజెక్ట్ అవుతుందని మేకర్స్ చెబుతున్నారు. అంతేకాదు, '%ఖాా%' దర్శకులతో కలిసి మరోసారి పని చేయడానికి కిరణ్ అబ్బవరం రెడీ అవుతున్నాడు. ఈ మూవీకి సీక్వెల్ తెరకెక్కించేందుకు దర్శకులు సిద్ధమవుతుండగా, వచ్చే ఏడాది ఈ ప్రాజెక్ట్ ప్రారంభం కానుంది.

'%ఖాా%' సక్సెస్ తర్వాత కిరణ్ అబ్బవరం ఈ కథను కంటిన్యూ చేయడం ఒక మంచి నిర్ణయంగా భావిస్తున్నారు. సీక్వెల్‌లో కథ ఎలా ఉండబోతుందో అనే విషయంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇకపోతే, '%ఖ% ర్యాంప్'తో పాటు మరో రెండు కొత్త సినిమాలకు కిరణ్ అబ్బవరం అంగీకారం తెలిపినట్లు టాలీవుడ్ వర్గాల సమాచారం. అయితే ఈ ప్రాజెక్ట్స్‌కు సంబంధించి మరిన్ని వివరాలను త్వరలో ప్రకటించనున్నారు. ఇవన్నీ కిరణ్ మాస్, కమర్షియల్ హీరోగా ముద్ర వేయడానికి ఉపయోగపడే కథలే అని టాక్. రొటీన్ స్టోరీల నుంచి కాస్త విభిన్నంగా ఉండే సినిమాలను ఎంచుకోవాలని కిరణ్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే కిరణ్ అబ్బవరం తన కెరీర్‌ను మరో మెట్టుపైకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నాడు. కొత్త కథలు, వైవిధ్యమైన కథనాలతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు

# అలాంటి వారితో స్నేహం చేయకండి : రాశీ ఖన్నా



ఊహలు గుసగుసలాడే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన రాశీ ఖన్నా మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ సినిమా సక్సెస్ అవడంతో అమ్మడికి వరుస ఆఫర్లు వచ్చాయి. తక్కువ కాలంలోనే పలు సినిమాల్లో నటించిన రాశీ ఖన్నా ప్రస్తుతం తెలుగు, తమిళ, హిందీ భాషల్లో సినిమాలు చేస్తోంది. రీసెంట్ గా రాశీ ఖన్నా తమిళ సినిమా అఘాతియాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోవడంలో విఫలమైంది. సినిమాలతో పాటూ సోషల్ మీడియాలో కూడా రాశీ యాక్టివ్ గా ఉంటుంది. ఫ్రెండ్‌షిప్ గురించి రాశీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరలవుతోంది.

మంచి ఫ్రెండ్స్ ను ఎంచుకునేటప్పుడు జీవితంలో తను నేర్చుకున్న విషయాల గురించి రాశీ ఆ వీడియోలో తెలిపింది. మనం మంచి వారితో స్నేహం చేసినప్పుడు మాత్రమే అన్నీ కరెక్ట్ గా ఉంటాయని, మిమ్మల్ని ప్రతీ విషయంలో ముందుకు నడిపించే వారితోనే స్నేహం చేయండి తప్పించి ఏం చేసినా కిందకు తోసే వారితో స్నేహం చేయొద్దని చెప్పిన రాశీ, తనకు చాలా గొప్ప స్నేహితులున్నారని, వారే తన బలమని తెలిపింది.తన గురించి కంప్లైంట్ చేస్తూ, ఎప్పుడూ బిజీగా ఉన్నామని చెప్పే వ్యక్తులకు తన దగ్గర టైమ్ లేదని, పాజిటివిటీ ఉన్న వారితోనే తానెప్పుడూ ఉంటానని చెప్తోంది రాశీ. ఫ్రెండ్‌షిప్ విషయంలో రాశీ ముక్కు సూటితనం చూసి అందరూ ఆశ్చర్యపోతూ ఆ వీడియోను తెగ షేర్ చేస్తున్నారు.ఇక సినిమాల విషయానికొస్తే రాశీ ఖన్నా ప్రస్తుతం తెలుగులో తెలుసు కదా అనే సినిమాలో నటిస్తోంది. స్టార్ బాయ్ సిద్దూ జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో రాశీ ఖన్నా కూడా ఓ హీరోయిన్ గా నటించనుండగా శ్రీనిధి శెట్టి మరో హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమాతో కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన దర్శకురాలిగా పరిచయం కాబోతుంది.

# జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యాన్ని నివారించండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి, మార్చి 04, రిపబ్లిక్ న్యూస్:- జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం లేకుండా నిర్ణీత కాల వ్యవధిలోగా అందచేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి వైద్యాధికారులు, మున్సిపల్ కమీషనర్లు, పంచాయతీ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జనన మరణ పత్రాల జారీపై ఇంటర్ డిపార్ట్మెంట్ కమిటీ సమావేశాన్ని సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. డీఎంహెఓ డా.వెంకటరమణ, డిసిహెచ్ఎస్ జఫరూళ్ళ, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపర్డెంట్ జిలాని, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, డిపిఓ జమీవుల్లా, స్టాటిస్టికల్ అధికారి సుజాత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యాన్ని నివారించి నిర్ణీత కాల వ్యవధిలోగా



అందజేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బిడ్డ పుట్టిన తర్వాత 21 రోజుల వ్యవధిలోపు డెలివరీ అయిన ఆసుపత్రిలోనే మెడికల్ ఆఫీసర్ నుండి పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులలో డెలివరీ అయిన కేసులు గ్యాప్ లేకుండా నిర్ణీత సమయంలోగా అప్లోడ్ చేసినందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను సూచించారు. గ్రామాల్లో పంచాయితీ సెక్రటరీలతో హోమ్ డెలివరీలు, రిజిస్ట్రేషన్ నమోదులపై సమగ్ర సర్వే నిర్వహించి అప్డేట్ చేయాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ఫారాలను ఆయా సచివాలయాల సెక్రటరీలకు స్వాధీనం చేయాలన్నారు. డివిజన్, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి జనన, మరణ రిజిస్ట్రేషన్, ధ్రువపత్రాల జారీపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. జనన, మరణ రికార్డులు సంబంధిత కార్యాలయాల్లో ఉండడంతో పాటు సచివాలయాల్లో కూడా అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జనన మరణ ధ్రువీకరణ పత్రాల జారీపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు డిస్ప్లే బోర్డులను ముఖ్య కూడలి ప్రదేశాలు, ప్రధాన కార్యాలయాల్లో ప్రదర్శించాలని కలెక్టర్ ఆదేశించారు.

# 167 కె జాతీయ రహదారి భూసేకరణ అధికారుల లీలలు

### రోడ్డు విస్తరణకు భూమి పోయిన రైతుకు కాకుండా ఇతర సంభందం లేని మహిళకు భూమి పరిహారం

నంద్యాల , మార్చి 04, రిపబ్లిక్ న్యూస్) : నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం గుమ్మడాపురం మజారా శింగరాజుపల్లె గ్రామానికి చెందిన మూగి. వెంకటరమణారెడ్డి ( యం. వి . రమణారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ ) అను రైతుకు సంబందించిన సర్వే నెంబర్ 331 తరిభూమి ( మాగాని ) 0.13 సెంట్లు కల్వకుర్తి - నంద్యాల 167 కె జాతీయ రహదారిలో భూమి పోయింది. ప్రభుత్వం రూ. 47,756 వేల పరిహారం చెల్లించేందుకు ఆవార్డు నోటీసు కూడా రైతుకు అందించింది. ప్రభుత్వం గత నెల జనవరి 31తేది నుంచి మొదటి విడతగా రైతులకు భూమి నష్ట పరిహారం వారి బ్యాంకు ఖాతాలోనే జమచేస్తుంది. రైతు రమణారెడ్డి నంద్యాల జిల్లా కలెక్టరేట్ లోని 167 కె భూసేకరణ కార్యాలయంకు వెళ్లి నా పొలం డబ్బులు రాలేదని సంబందించిన అధికారులను కోరగా రెండవ విడత నీకు నీ పొలం డబ్బులు జమ అవుతాయని



చెప్పడంతో వెనుతిరిగారు. అయితే ఈ రోజు ఫిబ్రవరి 4 వ తేదీ మా శింగరాజుపల్లె గ్రామానికే చెందిన మారేడు ప్రమీలమ్మ భర్త యోహాను ప్రభుత్వం మీ పొలం డబ్బులు మా భార్య బ్యాంకు అకౌంట్ కు జమ చేశారు. మీ డబ్బులు మాకెందుకు మేము బ్యాంకు నుంచి తీసుకోచ్చాము అని చెప్పడంతో గ్రామస్థులు ఒక్కసారిగా అవాక్కు అయ్యారు. రైతు రమణా రెడ్డి పొలం డబ్బులు దళిత మహిళ అకౌంట్ కు వేయడమేంటి. ఆయన పొలం పక్కన కూడా ప్రమీలమ్మ పొలం లేదే సంబంధం లేని వారికీ భూమి పరిహారం డబ్బులు ఎలా బ్యాంకు అకౌంట్ కు జమచేస్తారు, వారు బ్యాంకు నుంచి విడుదల చేసుకొని భాదిత రైతుకు నేరుగా ఎలా ఇస్తారని ప్రశ్నలు గుప్పించారు. ఇలా ఇంకెంత మంది రైతుల పరిహారం డబ్బులు చేతులు మార్చారో 167 కెభూసేకరణ అధికారులకే తెలియాలి. జిల్లా కలెక్టర్ వెంటనే తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకొని మళ్ళీ ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలి అని భాదిత రైతు కోరుతున్నారు.

# నూతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

### ఎంఎస్ఎంఈ సర్వేను వేగవంతంగా పూర్తి చేయండి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా









నంద్యాల ప్రతినిధి, మార్చి 04, రిపబ్లిక్ న్యూస్:- ఉపాధి అవకాశాలు కల్పించే నూతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా పరిశ్రమల మేనేజర్ జవహర్ బాబు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, జిల్లా నైపుణ అభివృద్ధి అధికారి శ్రీకాంత్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కిషోర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ సింగిల్ డెస్క్ విధానం కింద ఉపాధి అవకాశాలు సృష్టించే పారిశ్రామిక రంగ అభివృద్ధికి ముందుకొచ్చే నూతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి నూతన పరిశ్రమల ఏర్పాటుకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత మూడు నెలల కాలంలో నూతన పరిశ్రమలకు 13 దరఖాస్తులు రాగా సింగిల్ డెస్క్ విధానంలో 8 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశామని, పరిశీలనలో వున్న 5 పరిశ్రమల అనుమతులకు సంబంధించి నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకోవాలని పర్యావరణ, ఫ్యాక్టరీస్, అగ్నిమాపక శాఖాధికారులను ఆదేశించారు. ఉత్పాదన, సేవా రంగాల్లోని 18 యూనిట్లకు 0.72 కోట్ల విలువైన రాయితీ ప్రయోజనాల జారీకి కమిటీ ఆమోదం తెలిపింది. పెండింగ్ లో ఉన్న 22వేల యూనిట్ల ఎమ్ఎస్ఎమ్ఈ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఆదేశించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రభుత్వానికి సిఫారసు చేయాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

# మహానందీశ్వరుడికి రూ. 40 లక్షలు ఆదాయం



మహానంది, మార్చి 4, (రిపబ్లిక్ న్యూస్): మహానంది దేవస్థానంలో నిర్వహించిన బహిరంగ వేలాలతో పాటు సీల్డ్ టెండర్ల ద్వారా మహానందీశ్వర స్వామికి రూ. 40 లక్షలు ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ నల్లకాలువ శ్రీనివాస రెడ్డి తెలిపారు. మహానంది లోని పోచా బ్రహ్మానందరెడ్డి డార్మెటరీ భవనంలో మంగళవారం బహిరంగ వేలాలు, సీల్డు టెండర్లు నిర్వహించారు. ఈ మేరకు కొబ్బరి చిప్పల సేకరణ, సంప్రదాయ దుస్తుల విక్రయం, వాహనాల పూజల నిర్వహణ, మరుగుదొడ్ల నిర్వహణ, దేవస్థానం కార్యాలయం పక్కన, నంది విగ్రహం వద్ద హోటళ్లతో పాటు వివిధ భూములకు బహిరంగ వేలాలు జరిగాయి. వీటన్నింటి ద్వారా ఏడాదికి రూ. 40 లక్షలకు పైగా ఆదాయం వచ్చింది. కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎరమల మధు, ఆలయ సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగమల్లయ్య, నీలకంఠరాజు తదితరులు పాల్గొన్నారు.

**రెండోసారి టోల్ గేట్ల టెండర్లు వాయిదా:**

మహానందిలోని నంద్యాల, గాజులపల్లె వైపు ఉన్న రెండు టోల్గేట్ల నిర్వహణ లైసెన్స్ హక్కులో భాగంగా



బహిరంగ వేలాలు, సీల్డ్ టెండర్లు జరగగా గత ఏడాది కంటే తక్కువగా కోడ్ చేయడంతో వాయిదా పడ్డాయి. గత ఎడాది టోల్గేట్ల నిర్వహణ ద్వారా దేవస్థానానికి 1. 71 కోట్లు ఆదాయం రాగా మంగళవారం ఓ టెండర్ దారుడు 1. 34 కోట్లకు సీల్డ్ టెండర్ దాఖలు చేశారు. గత ఏడాది కంటే తక్కువగా కోడ్ చేయడంతో దేవస్థానం అధికారులు వాయిదా వేశారు.

# రంజాన్ మాసంలో ఉర్దూ పాఠశాలల పనివేళలు మార్పు

**ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు**

**ఈ నెల 30 తేదీ వరకు అనుమతి**

**సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మైనారిటీ మంత్రి ఫరూక్**



అమరావతి మార్చి 4( రిపబ్లిక్ న్యూస్) : రంజాన్ మాసంలో రాష్ట్రంలోని ఉర్దూ పాఠశాలలకు పని వేళల మార్పు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ మేరకు అమరావతిలో మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.రంజాన్ పవిత్ర మాసంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ముస్లిం ఉద్యోగులందరూ సాయంత్రం పనివేళల ముగింపు కంటే ఒక గంట సమయం ముందుగానే బయటకు వెళ్లేందుకు అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం గత నెలాఖరులోనే ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 3 తేదీ నుంచి 30 తేదీ వరకు ఉర్దూ విద్యాబోధన పాఠశాలల పని వేళలను మార్పు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు, తదితర సంస్థల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు మార్పు చేశామన్నారు. రాష్ట్రంలోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు,ఉర్దూ మీడియం సమాంతర విభాగం మరియు ఉర్దూ మీడియం డైట్ కళాశాలలకు పనివేళల్ల మార్పు వర్తిస్తుందని తెలిపారు. రంజాన్ మాసంలో ప్రభుత్వ శాఖల్లో పని చేసే ముస్లిం ఉద్యోగులు మతపరమైన ఆచారాలు నిర్వహించుకోవడానికి ఒక గంట ముందుగా బయటకు వెళ్లేందుకు అనుమతించే నిర్ణయం మరియు ఉర్దూ పాఠశాలల పని వేళల మార్పు పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ముస్లిమ్ సమాజం మరియు తన తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించండి


### జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్



నంద్యాల/ పాణ్యం, మార్చి 04, రిపబ్లిక్ న్యూస్ :- ప్రతిరోజు 25 ఎకరాలకు మించకుండా రీసర్వే పనులు జరిగేలా రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ ఆదేశించారు. మంగళవారం పాణ్యం మండలం, గగ్గటూరు గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనుల గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ మండలాల్లో జరుగుతున్న రీ సర్వే పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు 25 ఎకరాలకు మించకుండా రీసర్వే పనుల గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను పరిశీలిస్తూ విస్తీర్ణ కొలతలు అడిగి తెలుసుకుంటూ మార్పులు లేకుండా రికార్డుల్లో వున్న మేరకు సర్వే పనులు చేపట్టాలన్నారు. గ్రామ సరిహద్దు స్థిరీకరణ, స్టోన్ ప్లాంటేషన్ తదితర పనులు కూడా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్లో ఉన్న మ్యుటేషన్ కరెక్షన్స్, మ్యుటేషన్ ట్రాన్స్యాక్షన్స్ డేటా ఎంట్రీ కూడ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం పాణ్యం మండలం గగ్గటూరు గ్రామంలో డ్రాగన్ ఫ్రూట్స్ సాగుచేస్తున్న రైతు మిద్దె హుస్సేన్ పొలాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలిస్తూ పంట దిగుబడి, ఖర్చు, మార్కెటింగ్, సబ్సిడీ విషయాలు అడిగి తెలుసుకున్నారు. మండల తాసీల్దార్, గ్రామ సర్పంచ్, తదితరులు జేసీ వెంట పాల్గొన్నారు.

# అన్ని రాష్ట్రాల్లో శ్రీవారి ఆలయాలు

### స్థలాలు కేటాయించాలంటూ ఛైర్మన్ లేఖలు



తిరుమల, మార్చి 04, రిపబ్లిక్ న్యూస్ :-దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణానికి ఉచితంగా స్థలం కేటాయించాలని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు కోరారు. ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ రాశారు. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. సమాజ అభివృద్ధికి దోహదపడతాయి. దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం ప్రత్యేక పాత్ర పోషిస్తోంది. ఆధ్యాత్మికత వైపు అందరూ అడుగులు వేస్తున్నారు. ప్రతి రాష్ట్ర రాజధానిలో వేంకటేశ్వరస్వామి ఆలయం ఉండాలి. కోట్లాది మంది భక్తులు దేవాలయాలకు విరాళాలు ఇస్తున్నారు. వాటిని విద్య, వైద్యం సహా ఇతర సేవా కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తున్నాం. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణకు దేవాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని లేఖలో పేర్కొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com